News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS

చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :104 | ఖమ్మం | శనివారం, మే 31, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బీజేపీలో విలీనాన్ని ఒప్పుకోను

- కేసీఆర్‌కు రాసిన లేఖ లీకేజీపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్పందన
- బీజేపీతో పొత్తును, బీఆర్ఎస్ ను విలీనం చేసే అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడి



కేసీఆర్ ను కలిసే అవకాశం వచ్చినా... కలవలేకపోయాను




:తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ బయటకు రావడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి తీవ్రంగా స్పందించారు. మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాసిన లేఖ ఎలా బహిర్గతమైందో, దీని వెనుక ఎవరి ప్రమేయం ఉందో తేల్చాలని ఆమె డిమాండ్ చేశారు. లేఖ రాయడానికి ముందే కేసీఆర్‌ను కలిసే అవకాశం వచ్చినా,


వివరాలు 2లో..

# బీఆర్ఎస్ పార్టీ రీ బ్రాండింగ్ ప్లాన్

## చచ్చిన పార్టీకి ప్రాణం పోసేందుకే డ్రామా

## కేటీఆర్, కవిత, హరీశ్ చెల్లని రూపాయలు

కవితపై పెయిడ్ ఆర్టికల్స్ రాయిస్తున్నదెవరు?
బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటనేది తప్పుడు ప్రచారం
మా పార్టీ ఎదుగుదలను అడ్డుకునే పంచాది ఇది
కవితకు ధైర్యముంటే ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలె
మీ కుటుంబ గొడవలోకి బీజేపీని లాగొద్దు
బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు



## ధైర్యం ఉంటే కవిత ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడాలి: రఘునందన్ రావు

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ చచ్చిపోయిందని, దానికి ప్రాణం పోసేందుకు కల్వకుంట్ల ఫ్యామిలీ నాటకమాడుతోందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కేటీఆర్, కవిత బీఆర్ఎస్ రీ బ్రాండింగ్ కోసం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ లో కేటీఆర్, కవిత, హరీశ్ చెల్లని రూపాయలన్నారు. ఇవాళ నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తనపైనా వ్యక్తిగతంగా బురద చల్లుతున్నారని అన్నారు. కవితపై పెయిడ్ ఆర్టికల్స్ రాయిస్తున్నది గుర్తించి బయటపెట్టాలని సీఎంను కోరుతున్నట్టు రఘునందన్ రావు చెప్పారు. కేసీఆర్ కుటుంబం పదేండ్లు తెలంగాణను దోచుకున్నదని అన్నారు.

వివరాలు 2లో..

## ‘బ్రహ్మోస్’ దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు

- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ విలవిల్లాడిందన్న మోదీ
- ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం యుద్ధం ఆపమని వేడుకుందని ఎద్దేవా
- పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని వెల్లడి
- భారత క్షిపణులు తమ లక్ష్యాలను ఛేదించాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకారం

వివరాలు 2లో..



## అణ్వాయుధాలంటూ బెదిరిస్తే ఊరుకోం..

### పాకిస్తాన్ కు జైశంకర్ వార్నింగ్



భారత దేశం ఎప్పుడూ అణ్వాయుధ బెదిరింపులకు లొంగదని, ఉగ్రవాదం, దానిని పెంచి పోషించే వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు.
జాతి ప్రయోజనాల

వివరాలు 2లో..

## డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్

### కవిత వ్యవహారంపై స్పందించిన కిషన్ రెడ్డి



- కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా అన్న కిషన్ రెడ్డి
- అది వాళ్ల కుటుంబ సమస్య, బీజేపీకి సంబంధం లేదని స్పష్టీకరణ
- డాడీ-డాటర్ గొడవ అది.. బీజేపీ నేతలు మాట్లాడొద్దని సూచన
- పీఓకేను పాకిస్థాన్‌కు ఎవరిచ్చారని ప్రశ్న

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ వ్యవహారంపై కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ మొత్తం వ్యవహారాన్ని

వివరాలు 2లో..

# బీజేపీ, బీఆర్ఎస్ రహస్యంగా కుమ్మక్కయ్యాయి

- కవిత వాస్తవాలు బయటపెడుతున్నారు.. బండి సంజయ్‌ని తొలగించింది అందుకే: మహేశ్ కుమార్ గౌడ్
- బీఆర్ఎస్‌తో దోస్తీ కోసమే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారని వ్యాఖ్య
- శామీర్‌పేటలో ఈటల, హరీశ్‌రావు భేటీ అయి.. కేసీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడారని వెల్లడి

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య అవగాహన ఉందని, అందుకు అనుగుణంగానే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుల మధ్య రహస్య భేటీ జరిగిందంటూ ఆయన విమర్శించారు. సర్జికల్ స్ట్రైక్స్ విషయంలో బీజేపీ వైఖరిని మహేశ్ కుమార్ గౌడ్ తప్పుపట్టారు. "కేవలం కొన్ని సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ ప్రచారం చేసుకోలేదు"

వివరాలు 2లో..




## వల్లభనేని వంశీని ఆసుపత్రికి తరలించిన పోలీసులు



- వైసీపీ నేత వల్లభనేని వంశీకి అనారోగ్యం
- శ్వాస సంబంధిత సమస్యలతో ఇబ్బంది
- విజయవాడ ఆయుష్ ఆసుపత్రిలో చికిత్సకు తరలింపు
- హైకోర్టు ఆదేశాల మేరకు వైద్య సేవలు

వివరాలు 2లో..

## జీడీపీఏ3.9 లక్షల కోట్ల డాలర్లు



వివరాలు 2లో..

- అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం
- 2024-25లో వృద్ధి రేటు 6.5%
- 2025-26లో జపాన్‌ను అధిగమించే వీలు

## ప్రపంచ సుందరి ఎవరో?

- నేడు హైటెక్స్ వేదికగా మిస్ వరల్డ్ ఫైనల్
- టాప్-40లో మిస్ ఇండియా నందిని గుప్తా
- భారీ ఏర్పాట్లు.. బాలీవుడ్ తారల ప్రదర్శనలు



ప్రపంచ సుందరి–2025 ఎవరో తేలే సమయం ఆసన్నమైంది. విశిష్ట అతిథులు.. బాలీవుడ్ తారల ప్రదర్శనల నడుమ హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా శనివారం మిస్‌వరల్డ్ పోటీల ఫైనల్ జరగనుంది. కిరీటాన్ని సొంతం చేసుకునేందుకు 108 దేశాల అందాలభామలు పోటీపడుతున్నారు. మిస్ ఇండియా నందిని గుప్తా సహా 16 మంది సుందరీమణులు ఇప్పటికే టాప్ 40కి చేరుకున్నారు. మరో 24 మందిని న్యాయనిర్ణేతలు శనివారం ఎంపిక చేయనున్నారు. పలు దఫాల వడబోత అనంతరం చివరి దశలో అమెరికా–కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా–ఓషియానా

వివరాలు 2లో..

## కోటరీ వల్ల పార్టీ వదిలానే కానీ, జగన్ కు హాని కలిగే విధంగా మాట్లాడడం జరగదు

- జగన్‌కు వ్యతిరేకంగా ఎక్కడా మాట్లాడలేదని విజయసాయిరెడ్డి స్పష్టీకరణ
- తిరుపతి, వైజాగ్‌లో వ్యాఖ్యలు చేశానన్నది అవాస్తవం అని వెల్లడి
- ప్రస్తుతం రాజకీయాల్లో లేను, ఏ పార్టీతోనూ శత్రుత్వం లేదని వివరణ
- కొన్ని మీడియా సంస్థల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి

వివరాలు 2లో..



## నారా లోకేశ్ కు మంచి ఫ్యూచర్ ఉంది

- నారా లోకేశ్ ప్రజలతో మమేకమవుతున్నారని, ఆయనకు మంచి భవిష్యత్తు ఉందని ప్రశంస
- టీడీపీ మహానాడుకు వచ్చిన జనాలను చూసి ఆశ్చర్యపోయానన్న జేసీ
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆప్యాయతను గుర్తుచేస్తూ, జగన్ తీరును ప్రశ్నించిన వైనం

వివరాలు 2లో..



# డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్

కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత సమస్యగా అభివర్ణించారు. ఈ వ్యవహారంతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.

కవిత చుట్టూ నెలకొన్న వివాదాలపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ, "ఇది పూర్తిగా డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్ మధ్య నడుస్తున్న సమస్య. వారి కుటుంబానికి సంబంధించిన వ్యవహారంలో, వాళ్లు ఆడుతున్న డ్రామాలో బీజేపీ భాగస్వామి కాదు, కాబోదు" అని తేల్చిచెప్పారు. ఈ అంశంపై బీజేపీ నాయకులు ఎవరూ స్పందించవద్దని కూడా ఆయన సూచించారు. తెలంగాణ ప్రజానీకానికి సైతం ఈ వివాదంతో ఎటువంటి సంబంధం లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసేందుకు చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారంపై కూడా ఆయన ఘాటుగా స్పందించారు. "అసలు ఎవరు ఎవరితో చర్చలు జరిపారో బహిరంగంగా వెల్లడించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి నిరాధార ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు.

**పీఓకేను పాకిస్థాన్‌కు ఎవరిచ్చారు?**

భారత సైన్యం సాధించిన విజయాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని జి. కిషన్ రెడ్డి అన్నారు. దేశమంతా గర్వపడే సైనిక చర్యలను ఒక పార్టీకి ఆపాదించడం సరికాదని హితవు పలికారు. సైన్యం సాధించిన విజయాలను దేశ ప్రజలందరూ పండుగలా జరుపుకుంటుంటే, రేవంత్ రెడ్డికి మాత్రం అవి బీజేపీ కార్యక్రమాలుగా కనిపించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.

"మన ఎంపీలు పార్టీలకు అతీతంగా ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' వంటివి ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో వివరిస్తున్నారు. ఇంతకీ, పీఓకేను పాకిస్థాన్‌కు అప్పగించింది ఎవరు?" అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి వల్లే పీఓకే అంశం ఇప్పటికీ రావణకాష్టంలా రగులుతూనే ఉందని ఆయన ఆరోపించారు. గతంలో ఉగ్రవాదులు దాడులకు పాల్పడినప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు కేవలం సంతాప ప్రకటనలతో సరిపుచ్చాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కానీ, నరేంద్ర మోదీ ప్రభుత్వం అలా వ్యవహరించలేదని, పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించి మరీ సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించిందని గుర్తుచేశారు. "పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్‌కు ఎలాంటి నరకాన్ని చూపించామో యావత్ ప్రపంచం చూసింది" అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ భద్రత, సైనిక చర్యల విషయంలో రాజకీయాలు చేయడం తగదని ఆయన సూచించారు.

# నారా లోకేశ్ కు మంచి ఫ్యూచర్ ఉంది

రాష్ట్ర రాజకీయాల్లో తనదైన శైలిలో ముక్కుసూటిగా వ్యాఖ్యలు చేసే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. యువనేత లోకేశ్ ప్రజలతో మమేకమ వుతున్న తీరు అభినందనీయమని, ఆయనకు అద్భుతమైన రాజకీయ భవిష్యత్తు ం ఉందని జోస్యం చెప్పారు. అదే సమయంలో, వైసీపీ అధినేత జగన్ తన వైఖరి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని,రాజకీయ సమాధి తప్పదని ఘాటుగా హెచ్చరించారు. ఓ ప్రముఖ తెలుగు వార్తా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జేసీ ఈ వ్యాఖ్యలు చేశారు.

**లోకేశ్ లో పరిణతి.. ప్రజాదరణ**

నారా లోకేశ్ గురించి జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, "లోకేశ్ యువకుడు, విద్యావంతుడు. ముఖ్యంగా, ఆయన ప్రజలతో కలిసిపోతున్న తీరు నన్ను ఆకట్టుకుంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులే కాకుండా సాధారణ ప్రజలతో సైతం ఆయన ఎంతో ఓపికగా, ఆప్యాయంగా సంభాషిస్తున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలతో ఇంతలా మమేకమయ్యే నాయకులకు ఉజ్వల భవిష్యత్తు కచ్చితంగా ఉంటుంది. ఆయనలో రోజురోజుకూ పరిణతి కనిపిస్తోంది. ఇది పార్టీకి, రాష్ట్రానికి శుభపరిణామం" అని కొనియాడారు. యువశక్తి, ప్రజాకర్షణ లోకేశ్ ను ఉన్నత స్థానానికి తీసుకెళతాయని జేసీ దృఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

**జగన్‌కు హితవు.. మారకుంటే రాజకీయ సమాధే!**

జగన్ తీరుపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "జగన్, నువ్వు మాకు కావాల్సిన వాడివి. మీ అమ్మగారు మా తాడిపత్రి ప్రాంతం నుంచి వచ్చినవారే. నాకు ముగ్గురు నేతలంటే ప్రత్యేక అభిమానం, అందులో మీ తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఒకరు. ఆయన నాతో సహా అందరితో ఎంతో ఆప్యాయంగా ఉండేవారు. ఎక్కడ కనపడినా

ప్రేమగా పలకరించేవారు. కానీ, జగన్, నువ్వు ఎందుకిలా తయారయ్యావు?" అని ఆవేదన వ్యక్తం చేశారు. "మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం, అది చేస్తాం, ఇది చేస్తాం అని బెదిరింపు ధోరణి ప్రదర్శించడం సరైంది కాదు. ఇప్పటికైనా మారకపోతే రాజకీయంగా భూస్థాపితం కావడం ఖాయం" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**మహానాడు జనసంద్రం చూసి విస్మయం చెందాను!**

కడపలో జరిగిన టీడీపీ మహానాడుకు అనూహ్యంగా తరలివచ్చిన జనసందోహాన్ని చూసి తాను విస్మయానికి గురయ్యానని జేసీ తెలిపారు. నాయకుల కంటే సాధారణ ప్రజలే అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొనడం, పార్టీ పట్ల వారికున్న నమ్మకాన్ని సూచిస్తోందన్నారు.

# జీడీపీఏ3.9 లక్షల కోట్ల డాలర్లు

దిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ జనవరి-మార్చి త్రైమాసికంలో అంచనాలకు మించి రాణించడంతో, 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 6.5% వృద్ధి రేటును నమోదు చేసింది. జీడీపీ విలువ 3.9 లక్షల కోట్ల డాలర్లకు చేరి, ప్రపంచంలో అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జపాన్‌ను అధిగమించగలమన్న విశ్వాసం ఏర్పడుతోంది. దేశ వృద్ధిరేటు జనవరి-మార్చిలో 7.4 శాతంగా నమోదై, గత ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ త్రైమాసికంగా నిలిచింది. ప్రైవేటు వినియోగం పెరగడం, నిర్మాణం-తయారీ రంగాల్లో బలమైన వృద్ధి ఇందుకు తోడుగా నిలిచాయి. ఆర్థిక వేత్తల అంచనా అయిన 6.8% కంటే ఇది అధికం. 2024-25 అక్టోబరు-డిసెంబరులో నమోదైన 6.4% వృద్ధి కంటే ఇది ఎక్కువే. అయితే 203-24 మార్చి త్రైమాసిక వృద్ధి 8.4% కంటే తక్కువ అని జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) శుక్రవారం విడుదల చేసిన రెండో ముందస్తు అంచనాలు వెల్లడిస్తున్నాయి.

**వేగవంతమైన ఆర్థిక వ్యవస్థగా..**

ప్రభుత్వ అంచనాలకు అనుగుణంగానే 2024-25 మొత్తంమీద వృద్ధిరేటు 6.5 శాతంగా నమోదైంది. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి. 2023-24 వృద్ధిరేటు 9.2% కావడం గమనార్హం. అయితే 2024-25 వృద్ధి రేటు ప్రపంచంలోని అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే వేగవంతమైనది కావడం విశేషం. చైనా 2025 తొలి మూడు నెలల్లో 5.4 శాతమే వృద్ధి చెందింది.

దేశంలో కీలకమైన తయారీ రంగం 2023-24లో 12.3% వృద్ధితో సాగగా, 2024-25లో 4.5 శాతానికి పరిమితమైనందునే, గత ఆర్థిక సంవత్సరం మొత్తం వృద్ధిరేటుపై ప్రభావం పడింది. వ్యవసాయ రంగ వృద్ధి మాత్రం 2023-24 నాటి 2.7% నుంచి 4.6 శాతానికి పెరిగింది.

**5 లక్షల కోట్ల డాలర్ల దిశగా..**

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ధరల వద్ద రూ.330.68 లక్షల కోట్లు లేదా 3.9 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. దీంతో అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ తర్వాత అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. 2025-26లో 6.3-6.8% అంచనా వృద్ధితో జపాన్‌ను (4.19 లక్షల కోట్ల డాలర్లు) అధిగమించొచ్చు. వచ్చే కొన్నేళ్లలో 5 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరే దిశగా అడుగులు వేస్తోంది.

వాస్తవ జీడీపీ లేదా స్థిర ధరల వద్ద జీడీపీ విలువ 2024-25లో రూ.187.97 లక్షల కోట్లుగా నమోదైంది. తొలి సవరించిన అంచనాల్లో (ఎఫ్ఆర్ఈ) 2023-24కు నమోదైన రూ.176.51 లక్షల కోట్లతో పోలిస్తే 6.5% వృద్ధి రేటు నమోదైనట్లు లెక్క. అదే వాస్తవ జీడీపీ అయితే రూ.301.23 లక్షల కోట్ల నుంచి రూ.330.68 లక్షల కోట్లకు చేరడంతో 9.8% వృద్ధి కనిపించింది.

**జీవీఏ లెక్కల ప్రకారం..**

వాస్తవ స్థూల విలువ జోడింపు (జీవీఏ) 2024-25లో రూ.171.87 లక్షల కోట్లుగా అంచనా వేశారు. 2023-24 నాటి రూ.161.51 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 6.4% అధికం. సాధారణ జీవీఏ రూ.274.13 లక్షల కోట్ల నుంచి రూ.300.22 లక్షల కోట్లకు చేరుకుంది.

**ద్రవ్యలోటు లక్ష్యాన్ని సాధించాం**

**2024-25లో 4.8 శాతమే**

**దిల్లీ:** 2024-25 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు లక్ష్యమైన 4.8 శాతాన్ని (జీడీపీలో) ప్రభుత్వం సాధించిందని కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) శుక్రవారం తెలిపింది. ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టిన సవరించిన అంచనా (రూ.15,69,527 కోట్ల)కు దగ్గరగా.. రూ.15,77,270 కోట్లుగా ద్రవ్యలోటు నమోదైంది. సీజీఏ గణాంకాల ప్రకారం.. సవరించిన బడ్జెట్ అంచనా (ఆర్ఈ)ల్లో 98.3% లేదా రూ.30.36 లక్షల కోట్లుగా ప్రభుత్వ ఆదాయం నమోదైంది. వ్యయాలు ఆర్ఈలో 98.7% లేదా రూ.46.55 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

**2023-24లో ద్రవ్యలోటు 5.63 శాతంగా నమోదైంది.**

'వరుసగా నాలుగో ఏడాదీ వేగవంతమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగింది. నాలుగో త్రైమాసికంలో మన తయారీ, సేవల సామర్థ్యాన్ని పెంచిన చిన్న, మధ్య, భారీ స్థాయి పరిశ్రమలకు కృతజ్ఞతలు. వ్యవసాయం అయితే కొవిడ్ పరిణామాల్లోనూ, ఆ తర్వాతా రాణించింది.'

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

'2047 కల్లా ఒక అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే భారత తయారీ రంగంలో పరివర్తన అవసరం. దీని వల్ల వ్యవసాయం నుంచి ప్రజలు బయటకు కూడా రావొచ్చు. ప్రస్తుతం 90% తయారీ కార్యకలాపాలు 5-6 రాష్ట్రాల్లోనే జరుగుతున్నాయి. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థకు చైనా కేంద్రంగా మారింది. భారత్ ఆ స్థాయికి ఎందుకు చేరకూడదు?'

# అణ్వాయుధాలంటూ బెదిరిస్తే ఊరుకోం..

- మొదటి పేజి తరువాయి

కోసం ఎటువంటి చర్యలకైనా భారత్ ముందుంటుందన్నారు జైశంకర్. శుక్రవారం (మే30) గుజరాత్‌లోని పారుల్ యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమంలో జైశంకర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ సంబంధాలలో కొన్ని వర్గాలలో బహిరంగ లావాదేవీలు ఒక ఫ్యాషన్"గా మారిందన్నారు.

**పర్యాటక ఆర్థిక వ్యవస్థను నాశనం చేసే ప్రయత్నం చేశారు..**

పహల్గాం ఉగ్రదాడితో జమ్మూకాశ్మీర్ లోని పర్యాటక ఆర్థిక వ్యవస్థను నాశనం చేసే ప్రయత్నం చేశారు. దీంతోపాటు మతపరమైన విభేదాలు రెచ్చగొట్టేందుకు పెద్ద కుట్ర చేశారని జైశంకర్ అన్నారు. ఉగ్రమూకలు చేసిన ఈ అనాగరిక హత్యలకు గట్టి బుద్ధి చెప్పడం అవసరం అని భావించాం.బహవల్పూర్ ,మురిడ్కేలలోని ఉగ్రవాద కమాండ్ కేంద్రాలను నాశనం చేయడం ద్వారా అది సాధించామన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషఇస్తున్న వారు మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.కాలం మారిపోయింది .ఉగ్రవాద కేంద్రాలు మూతపడ్డాయి ఇది ఉగ్రవాదం పట్ల భారత్ ఆగ్రహం, దాని చర్యల ద్వారా స్పష్టంగా కనిపిస్తుందని జైశంకర్ అన్నారు.

పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదంపై భారత్ స్పందించిన తీరును ప్రపంచ దేశాలు అర్థం చేసుకున్నాయన్నారు. అది భారత్ చాలా ధైర్యాన్నిచ్చిందన్నారు జైశంకర్. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్ ,పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు.భారత్, ఇతర దేశాలు అనుసరిస్తున్న దౌత్యం మధ్య వ్యత్యాసం గురించి మాట్లాడారు జైశంకర్. కొన్ని దేశాల "లావాదేవీ" విధానాలను ప్రస్తావించారు. "అంతర్జాతీయ సమాజంలో దాదాపు 200 దేశాల మనకు జాతీయ విధానంపై ఆసక్తి చూపుతున్నాయి. ఇతర దేశాలతో వ్యవహరించేటప్పుడు బహిరంగంగా లావాదేవీలు చేయడం కొన్ని వర్గాలలో ఒక ఫ్యాషన్‌గా మారింది.

వాలు, విలువలు చాలా ముఖ్యమైనవి. భారతదేశం ఆ కోవకు చెందినది" అని మంత్రి జైంకర్ అన్నారు.భారతదేశం ఒక అరుదైన నాగరిక దేశం.. నేడు ప్రపంచ దేశాల మధ్య సముచిత స్థానాన్ని పొందుతోందని జైశంక్ర్ అన్నారు.

# ప్రపంచ సుందరి ఎవరో?

ఖండాల నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేస్తారు. ఈ నలుగురిలో తుది ప్రశ్న ద్వారా మిస్‌వరల్డ్‌ను ప్రకటిస్తారు. మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా 72వ ప్రపంచ సుందరికి కిరీటాన్ని ధరింపజేస్తారు. ఫైనల్‌కు వేదికైన హైటెక్స్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్తు కాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.

ప్రముఖ నటుడు సోనూసూద్‌కు మిస్‌వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డును అందజేయనున్నారు.

**న్యాయ నిర్ణేతలు వీరే**

జ్యూరీ హెడ్: మిస్ వరల్డ్ ఛైర్‌పర్సన్ జూలియా మోర్లే

జ్యూరీ సభ్యులు: సోనూసూద్(నటుడు), సుధారెడ్డి(ఆంత్రప్రెన్యూర్) కెరినా టిర్రెల్(2014 మిస్ ఇంగ్లాండ్)

హాజరయ్యే ప్రముఖులు: మానుషి చిల్లర్ (2017 మిస్ వరల్డ్) 2016 మిస్‌వరల్డ్ స్టెఫాని డెల్, ప్రజెంటర్ సచిన్ కుంభార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బాలీవుడ్ స్టార్లు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్‌లు ప్రదర్శనలతో అలరించనున్నారు.

**ఆరుసార్లు మన సొంతం..**

మిస్‌వరల్డ్ పోటీలు 1951లో ప్రారంభం కాగా మనదేశం మూడోసారి ఆతిథ్యమిస్తోంది. గతంలో బెంగళూరు(1996), ముంబయి(2024)లో జరిగాయి. ప్రపంచసుందరి కిరీటాన్ని మన దేశ భామలు ఆరుసార్లు సొంతం చేసుకున్నారు. రీటా ఫారియా(1966), ఐశ్వర్యారాయ్ (1994), డయానా హెడెన్(1997), యుక్తాముఖి(1999), ప్రియాంక చోప్రా(2000), మానుషి చిల్లర్(2017) కిరీటాన్ని దక్కించుకున్నారు. 1952లో అతితక్కువగా 11 దేశాల భామలు మాత్రమే పోటీపడగా 2013లో అత్యధికంగా 127 దేశాలకు చెందిన అతివలు పోటీపడ్డారు.

**మిస్‌వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్‌గా సుధారెడ్డి**

మేఘా(ఎంఈఐఎల్) సంస్థ డైరెక్టర్ సుధారెడ్డిని మిస్‌వరల్డ్ సంస్థ గ్లోబల్ అంబాసిడర్‌గా నియమించినట్లు సంస్థ ఛైర్‌పర్సన్ జూలియా మోర్లే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## 'బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు

భారత బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు కంటి మీద కునుకు లేకుండా చేసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పం దనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మూడు వారాలకు, నేడు కాన్పూర్ లో ప్రధాని ఈ వ్యాఖ్యలతో పాకిస్థాన్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల నుంచి భారత సైనిక దళాల పరాక్రమం వైపు ప్రసంగాన్ని మళ్లించిన ఆయన, "మనం పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. "మన సాయుధ బలగాల వీరోచిత చర్యలతో పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చింది" అని వెల్లడించారు. కాన్పూర్ ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ భారతదేశ 'సైనిక శక్తి'ని ప్రపంచానికి చాటిచెప్పిందని ప్రధాని ఉద్ఘాటించారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణి గురించి ప్రత్యేకంగా ప్రశంసించారు. "బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులను మిగిల్చింది" అని ఆయన పేర్కొన్నారు. భారత క్షిపణులు - మే 9, 10 తేదీల రాత్రులలో ప్రయోగించినవి - తమ దేశంలోని అనేక లక్ష్యాలను ఛేదించాయని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ధృవీకరించిన నేపథ్యంలో ప్రధాని మోదీ బ్రహ్మోస్ గురించి ప్రస్తావించడం గమనార్హం. బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణుల దాడి పాక్ సైన్యాన్ని అప్రమత్తం చేసిందని అజర్‌బైజాన్‌లో షరీఫ్ వ్యాఖ్యానించారు. బ్రహ్మోస్ దాడికి కొద్దిసేపటి ముందే పాకిస్థాన్ కూడా దాడికి సిద్ధమైందని ఆయన తెలిపారు. మే 10వ తేదీ తెల్లవారుజామున బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణులు పాకిస్థాన్‌లోని కీలకమైన నూర్ ఖాన్ వైమానిక స్థావరం, ఇతర లక్ష్యాలను తాకినట్లు షరీఫ్ అంగీకరించారు.

## బీజేపీలో విలీనాన్ని ఒప్పుకోను

- మొదటి పేజి తరువాయి

కొన్ని కారణాల వల్ల కలవలేకపోయానని కవిత తెలిపారు.

"నాకంటూ ప్రత్యేక జెండా గానీ, అజెండా గానీ లేవు. బీఆర్ఎస్ నా పార్టీ, కేసీఆరే నా నాయకుడు" అని కవిత మరోసారి తేల్చిచెప్పారు. పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు. పార్టీలో కేసీఆర్ నాయకత్వాన్ని తప్ప మరెవరి నాయకత్వాన్ని తాను అంగీకరించే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు.

బీజేపీతో పొత్తుల అంశంపైనా కవిత ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీ వైపు చూడకూడదని... బీజేపీతో పొత్తు పెట్టుకుని బాగుపడిన పార్టీలు చరిత్రలో లేవు అని ఆమె వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తామంటే అస్సలు ఒప్పుకునేది లేదని ఆమె స్పష్టం చేశారు. పార్టీలో నెలకొన్న సమస్యలు, పుట్టుకొస్తున్న కోవర్టుల గురించే తాను అధినేతకు లేఖ రాశానని, ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎన్నో ఆవేదనలు భరించలేకే ఈ లేఖ రాయాల్సి వచ్చిందని తెలిపారు. "నా మీద దృష్టి తగ్గించి, ముందు లేఖను లీక్ చేసిన వారిని పట్టుకోండి" అని పార్టీ అధిష్ఠానానికి ఆమె హితవు పలికారు.

## ధైర్యం ఉంటే కవిత ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడాలి: రఘునందన్ రావు

- మొదటి పేజి తరువాయి

కవిత రెండు స్టేట్ మెంట్లు ఇస్తూ కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తున్నారని అన్నారు. ఒక సారి బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసేందుకు చర్చలు జరిగాయనీ, మరోసారి కేసీఆరే తమ నాయకుడని అంటున్నారన్నారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే ఈ చెత్త పంచాయితీ ముందుకు తెచ్చారని చెప్పారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసేందుకు చర్చలు జరగలేదని క్లారిటీ ఇచ్చారు. కవిత చిట్ చాట్ లు కాకుండా ధైర్యం ఉంటే ప్రెస్ మీట్లు పెట్టాలని చెప్పారు. కుటుంబ పంచాయితీని వాళ్లే తేల్చుకోవాలని అన్నారు. హరీశ్ రావు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హోదాలో తన కుమార్తె ఆస్పత్రిని ప్రారంభించారని, ఆ కార్యక్రమానికి మంత్రి తలసానితోపాటు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కూడా వచ్చారని అన్నారు. ఆయన బీజేపీ కోవర్టయితే మంత్రి వర్గం నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు. బీఆర్ఎస్ కు జనం గుండెల్లో స్థానం లేదని, జాగా కోసం అన్నా, చెల్లె కొట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ బలహీన పడాలనుకునే వాళ్లే కవిత వెనుక ఉన్నారని చెప్పారు. కవిత పార్టీ పెడుతుందనే సమాచారం తనకు ఉందన్నారు. పక్క రాష్ట్రంలో ఉన్న పంచాయితే తెలంగాణ వరకూ వచ్చిందని పరోక్షంగా షర్మిలను ఉద్దేశించి అన్నారు.

## కోటరీ వల్ల పార్టీ వదిలానే కానీ, జగన్ కు హాని కలిగే విధంగా మాట్లాడడం జరగదు

వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి తనపై వస్తున్న కొన్ని వార్తలను తీవ్రంగా ఖండించారు. జగన్ కు వ్యతిరేకంగా తాను తిరుపతి, విశాఖపట్నంలలో మాట్లాడినట్లు కొన్ని పత్రికలు, టీవీ ఛానళ్లు చేస్తున్న ప్రచారంలో ఎంతమాత్రం నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

"జగన్ గారికి వ్యతిరేకంగా నేను తిరుపతిలో, వైజాగ్ లో మాట్టాడినట్లు కొన్ని ఊరూ పేరూ లేని పత్రికలు, టీవీ చానళ్ళు చేస్తున్న ప్రచారం నా దృష్టికి వచ్చింది. జగన్ గారికి వ్యతిరేకంగా ఆఫ్ రికార్డ్ గానీ, ఆన్ రికార్డు గానీ నేను ఎక్కడా మాట్లాడలేదు. కోటరీ వల్ల, విభేదించి పార్టీ వదిలానే కానీ, జగన్ గారికి హాని కలిగే విధంగా ప్రవర్తించడం, మాట్లాడడం జరగదు. నేను రాజకీయాల్లో లేను. ఏ రాజకీయ పార్టీతో లేదా ఏ నాయకుడితో నాకు శతృత్వం లేదు. నేను ఏ విషయం మాట్లాడదలచుకున్నా మీడియా ముందు నేరుగా నిస్సంకోచంగా మాట్లాడతా. లేదా నా అధికారిక 'ఎక్స్' ద్వారా తెలియజేస్తా. తెరవెనుక బాగోతాలు, నటనలు, ప్రస్తావనలు ఉండవు. నా పేరిట అవాస్తవాలు ప్రచారం చేయటానికి ఉబలాటపడుతున్న వారు నల్ల కోట్లు వేసుకుని ఎలక్ట్రానిక్ మీడియాలో చేస్తున్న ప్రచారాలను, చెత్త పత్రికల్లో రాస్తున్న రాతలను నమ్మవద్దని కోరుతున్నాను" అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.


## వల్లభనేని వంశీని ఆసుపత్రికి తరలించిన పోలీసులు

వైసీపీ నేత, పలు కేసులలో రిమాండ్ ఖైదీగా ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ గత కొన్నిరోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. దీంతో ఆయనను మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రికి తరలించారు. కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన, వైద్య సహాయం కోసం విజ్ఞప్తి చేసుకున్నారు.వంశీ అభ్యర్థనను పరిశీలించిన హైకోర్టు, ఆయనకు విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు అనుమతి మంజూరు చేసింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు, విజయవాడ జిల్లా జైలు అధికారులు పోలీసుల సహాయంతో వంశీని ఆసుపత్రికి తరలించారు. ఆయనకు అవసరమైన వైద్య పరీక్షలు చేసి, చికిత్స అందించనున్నారు.అయితే, వల్లభనేని వంశీ ఆసుపత్రికి చేరుకున్న సమయంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వంశీని ఆసుపత్రి లోపలికి తీసుకెళుతున్న దృశ్యాలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులకు, ఆసుపత్రి సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

## బీజేపీ, బీఆర్ఎస్ రహస్యంగా కుమ్మక్కయ్యాయి

అని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ గొప్పతనాన్ని ఆనాటి ప్రతిపక్ష నేత వాజ్‌పేయి కూడా గుర్తించి 'అపర కాళీ' అని ప్రశంసించారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీకి, ప్రస్తుత ప్రధాని మోదీకి పోలికే లేదని ఆయన అన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అంతర్గత సంబంధాలు నెలకొన్నాయని ఆయన ఆరోపించారు. "బీజేపీ, బీఆర్ఎస్ సయోధ్య గురించి కవిత ఇప్పుడు వాస్తవాలు బయటపెడుతున్నారు. బీఆర్ఎస్‌తో దోస్తీకి అడ్డుగా ఉన్నందునే బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించింది నిజం కాదా?" అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ నేతలకు ప్యాకేజీలు అందుతున్నాయని స్వయంగా ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగే చెబుతున్నారని, ఆయన మాటలకు బీజేపీ పెద్దలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.శామీర్‌పేటలోని ఒక ఫామ్‌హౌస్‌లో బీజేపీ నేత ఈటల రాజేందర్, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రహస్యంగా సమావేశమయ్యారని ఆరోపించారు. "ఆ ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్ మోదీ పార్టీలో ఉన్నారా? లేక కేసీఆర్ పార్టీలో ఉన్నారా? తేల్చుకోవాలి. కాళేశ్వరం కుంభకోణం నుంచి బయటపడేందుకే ఈటల రాజేందర్ ఇప్పుడు కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారు" అని ఆయన ఆరోపించారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షులు బండ సోమయ్య కుమారున్ని పెండ్లికి వచ్చి ఆశీర్వదించిన బిజెపి నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండల కేంద్రంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు బండ సోమయ్య కుమారుని పెళ్లికి వచ్చి ఆశీర్వదించిన బిజెపి నాయకులు తుమ్మల మురలీధర్ రెడ్డి గుజ్జ సోమ నర్సయ్య గజరాజు కాశీనాథ్ సాయి రెడ్డి చంద్రారెడ్డి రాగటి మచ్చ గిరి లోడి బద్రి రాఘవేందర్ రెడ్డి గుర్రం చైతన్య తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేందర్ మోడీ గారికి పాలాభిషేకం

- మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ గారి ఆధ్వర్యంలో



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన అన్నదాతలకు మోడీ 14 ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచినందుకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం బిజెపి సీనియర్ నాయకులు నాయకులు బొట్టు అబ్బయ్య తుమ్మల మురలీధర్ రెడ్డి గుజ్జ సోమ నరసయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంద్రారెడ్డి భూత అధ్యక్షులు రేగటి మచ్చ గిరి లోడ్ వెంకటయ్య బబ్బురి వీరస్వామి లోడి బద్రి బిజెపి నాయకులు బండారు సత్యనారాయణ ఎరకల వాసుదేవ్ సాయిరెడ్డి చంద్రారెడ్డి నరసింహా మేడి సాగర్ గజ్జెల్లి మధు మజ్జిగ నరేష్ గుర్రం చైతన్య గాదని కృష్ణమూర్తి బీజేవైఎం నాయకులు బండారు సాయి బొజ్జ పవన్ ఆకుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అహల్య బాయ్ హెరీల్కర్ జయంతి ఉత్సవాలు




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే:30** దక్షిణ నియోజకవర్గం 29వ వార్డులో అహల్య బాయ్ హెరీల్కర్ 300 సంవత్సరాల జయంతి ఉత్సవం విశాఖ దక్షిణ నియోజక వర్గ కన్వీనర్ అత్తిలి శంకర్రావు ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ సమావేశమునకు ముఖ్య అతిధిలుగా ..ఈ ప్రోగ్రాం కన్వీనర్ రామ్మోహన్ రావు,ఉమ్మడి సుజాత మరియు శ్రీకాకుళం ఇంచార్జ్ విజయానంద రెడ్డి, మెడికల్ ఇంచార్జ్ రూపాకుల రవికుమార్, ఉపాధ్యక్షులు గిరిజా, రాజ్ కుమార్ శర్మ, చొక్కాకుల రాంబాబు మండల ప్రెసిడెంట్ నాగ శివారెడ్డి, సీనియర్ నాయకురాలు పావని, సుశీల, గురు గోవింద్ సింగ్, కో కన్వీనర్ కారాల్ మహేష్, మహిళా నాయకురాలు కళ్యాణి సుందరం వివిధ వార్డు నాయకులు మరియు మహిళా నాయకులు అందరూ పాల్గొని ఈ సమావేశం విజయవంతం చేసినారు.

## పైన టమాట ట్రేలు కింద పశువులు..

డీసీఎంలో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 30,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుండి హైదరాబాద్ కబేళాలకు పశువులను అక్రమంగా డీసీఎం లో తరలించడానికి డీసీఎం లో పైన టమాట పెట్టెలు అమర్చి కింద పశువులను ఊపిరి ఆడకుండా కట్టేసి తరలిస్తుండగా ఏటూరునాగారం లో పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీలో భాగంగా డీసీఎం పట్టుబడింది. వాహనంలోని 17 పశువులను గోశాలకు తరలించిన పోలీసులు.

# మత్స్యకారుల జాతరోత్సవానికి వాసుపల్లి రూ.20 వేలు విరాళం


- సంక్షేమ పథకాలపై కోత విధింపు సరికాదు
- అర్హులందరికీ మత్స్యకార భరోసా అందించాలి
- వాసుపల్లికి ఆహ్వాన పత్రిక అందజేసిన మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 30 :** ఉత్తరాంధ్ర మత్స్యకారుల జాతరోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.20 వేలు విరాళం అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ చింతపల్లి పోతురాజు (పులి), ఉపాధ్యక్షుడు కాసరపు వెంకటేశ్వరరావు (వాసు) వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిసి పండుగా ఆహ్వాన పత్రిక అందజేశారు.మత్స్యకారులంటే ప్రత్యేక మమకారం చూపించే వాసుపల్లి గణేష్ కుమార్ ఎప్పటిలానే సొంత నిధులతో 20వేల రూపాయలు నగదును వారికి అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన శనివారం 14వ తేదీ వరకు శ్రీ పోలమాంబ భూలోక మాత, కొత్తమాంబ అమ్మవార్ల వార్షిక త్రైవార్షిక మహోత్సవాలు ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తారన్నారు. తమ జాలరి కులం ఇక్కడి స్థానిక అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తూ ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. గంగపుత్రులుగా సముద్రంలో వేటకు వెళుతూ ప్రాణాలు పణంగా పెట్టే జీవనం సాగించే తమ బతుకులు అన్ని గాలిలో దీపం అన్నారు. అటువంటి మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అందించే మత్స్యకార భరోసాలో కూడా 50% మంది అర్హులకు ఇవ్వకుండా మొండి చేయి చూపిందన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులకు అందించిన భరోసా కానీ, కాలిన బోట్లకు కోట్ల రూపాయల నష్టపరిహారం ఇచ్చి ఆదుకున్నారన్నారు. వందల కోట్లతో జెట్టి నిర్మాణాలు ఆధునీకరణకు అప్పటి వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. మత్స్యకారులంటే చిన్నచూపు చూసే చంద్రబాబు మత్స్య పారిశ్రామికల జీవితాలతో ఆట్లాడుకోవద్దని హెచ్చరించారు. వారి సమస్యలను డిమాండ్లను పరిష్కరించి, మత్స్యకార భరోసా అర్హులందరికీ అందజేయాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుమార్తె ఫీజుకు వాసుపల్లి రూ.12 వేలు ఆర్థికసాయం

- రాష్ట్రంలో కుంటిపడిన విద్యా, వైద్యం పథకాలు
- తన వర్గం అభివృద్ధి కోసం భ్రమరావతిలో మునిగిపోయిన బాబు
- చంద్రబాబుకు సీఎంగా కొనసాగే అర్హత లేదు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 30:** విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్య ప్రదాతగా సేవలందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ గురువారం కార్యకర్త కుమార్తెకు రూ.12 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి సమక్షంలో ఆ వార్డు బూతు ప్రెసిడెంట్ అంబటి అప్పలరాజు కుమార్తె స్రవంతి ఇంటర్లో చేరేందుకు రూ.12 వేలు ఫీజును తన సొంత నిధులిచ్చి ప్రోత్సహించారు. ప్రజలే కాదు కార్యకర్తలు కూడా దేవుళ్ళుగా భావిస్తూ ఓ పక్క పార్టీ బలోపేతం తో పాటు తన సేవ ను విస్తృతం చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ ప్రశంసలుఅందుకుంటున్నారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ కి అందించిన సహకారానికి వారు కృతజ్ఞతలు తెలియాజేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖరరెడ్డి, తనయుడు జగన్మోహన్ రెడ్డి, పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా
విద్య, వైద్యాన్ని పేదలకు అందించారన్నారు. ఈ రెండు కల్పిస్తే ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధించవచ్చునన్నారు. కానీ ముఖ్యమంత్రిగా అందలం ఎక్కిన చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను, విద్యార్థుల్ని మోసం చేస్తే వారి తిరుగుబాటును కూటమి తట్టుకోలేదని హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ లో ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేకపోతున్నా చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని జనసేన పవన్ కళ్యాణ్ కానీ బిజెపి కానీ అదరోహించాలన్నారు. ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి అంటే జగన్మోహన్ రెడ్డి నీ చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు అవినీతిరహితంగా ప్రజల ఖాతాల్లో చేరవేసిన ఘనత జగనన్నదేనన్నారు. కానీ చంద్రబాబు కేవలం తన వర్గం చౌదరీలకు మాత్రమే బలోపేతం చేసే భ్రమరావతి నిర్మాణంలో మునిగిపోయారన్నారు. ఇక పేదలకు ఇచ్చిన హామీలు కానీ, రాష్ట్ర అభివృద్ధి వదిలి రెడ్ బుక్కు రాజ్యాంగం నడుపుతున్న నారా లోకేష్ ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్సిపి వర్గంపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. ప్రజలు ఒక సంవత్సరం పాలనలోనే విసుగిపోయారని, వచ్చే వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్
సనపల భరత్, ఎర్నిమాంబ టెంపుల్ చైర్మన్
లండా రమణ, వైసీపీ సీనియర్ నాయకుడు లింగం శ్రీను, సౌత్ చేనేత విభాగం అధ్యక్షురాలు కాకి పద్మ, 35వార్డు అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి,39 వార్డు %ఽ% బూత్ కమిటీ అధ్యక్షుడు ముజుబ్ ఖాన్, 30వ వార్డ్ ఇంచార్జ్ దశమంతుల చిన్ని, దూడ అప్పారావు, సూరడా లక్ష్మణ్ రావు, వాసుపల్లి రాజు, చింతకాయల వాసు, గనగళ్ళ రామరాజు, చింతకాయల వాసు, చేపల రాజు పాల్గొన్నారు.

## ప్రతికంఠం పూర్ణచందర్ రాజు - హేమలత రాజు దంపతులకు సన్మానం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూరు మండలం కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ మాజీ యంపిపీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, ప్రతికంఠం హేమలత రాజు దంపతులను హైదరాబాద్ రవీంద్రభారతి లో జరిగిన భట్రాజు పురస్కారాల ప్రదానోత్సవం లో ఘనంగా సత్కరించారు. వీరు ఆత్మకూరు మండల కేంద్రం సర్పంచులు గా పనిచేసారు.అనేక. పదవులు నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్ర భట్రాజు సంఘం ప్రధాన కార్యదర్శి గా పూర్ణచందర్ రాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గా ప్రతికంఠం హేమలత రాజు పనిచేయుచున్నారు. వీరు ఇరువురు రాష్ట్ర సంఘానికి చేస్తున్న సేవలను గుర్తించి హైదరాబాద్ రవీంద్రభారతి లో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నామని తెలిపారు. మా సంఘాన్ని ముందుకు తీసుకు వెళ్ళటానికి కృషిచేస్తామని తెలిపారు
ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు ,రాళ్ళబండి కృష్ణమోహన్ రాజు, పుల్లమ రాజు, నరసింహా రాజు బాపిరాజు విజయరామరాజు, అరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా 675 హెక్టార్లలో నాటనున్న 40 లక్షల మొక్కలు.

- "నీటి బిందువు - జలసింధువు" లో ఇప్పటికే పూర్తయిన.
- 48 నూతన చెరువుల నిర్మాణం.. 25కి పైగా చెరువుల్లో పూడిక తీత.
- మరో వారంలో మిగిలిన చెరువులు పూర్తి చేయాలి
- సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశాలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మే 30,** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జూన్ 1వ తేదీ నుంచి సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ఈ ఏడాది 675 హెక్టార్లలో 40 లక్షల మొక్కలను నాటి సంరక్షించాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి బిందువు – జల సింధువు కార్యక్రమం ప్రగతి, అలాగే వన మహోత్సవం కోసం ఏర్పాట్లపై ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, అటవీ, పర్యావరణ శాఖలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏరియాల వారీగా వన మహోత్సవ లక్ష్యాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని ప్రతి ఏరియాలో ఉత్సాహంగా నిర్వహించాలని, కార్మికులు, స్థానికులు పాల్గొనేలా చూడాలని సూచించారు.
అలాగే సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపుదలకు సంస్థ చేపట్టిన నీటి బిందువు–జలసింధువు కార్యక్రమం పై కూడా ఆయన సమీక్షించారు. సింగరేణి ప్రాంతంలో మొత్తం 62 మినీ చెరువులను తవ్వాలని నిర్ణయించగా వీటిలో ఇప్పటికే 48 చెరువుల నిర్మాణం పూర్తవడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిన మినీ చెరువుల నిర్మాణం వారం లోగా పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే ఆయా ఏరియాల్లో ఉన్న చెరువుల్లో 43 చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా.. ఇందులో 25 చెరువుల్లో పనులు పూర్తయినట్లు ఏరియా అధికారులు వివరించారు. వీటిని స్థానిక ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీటిని పూర్తి చేయడం ద్వారా సింగరేణి ఆధ్వర్యంలో 105 నూతన చెరువుల నిర్మాణం, పూడికతీత చేసినట్లు అవుతుందని, ఇది అతి పెద్ద సామాజిక ప్రయోజన కార్యక్రమంగా నిలిచిపోతుందన్నారు.
వర్షాకాలం లో కొత్తగా ఏర్పాటు చేసిన చెరువుల్లో నీరు చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలని, నీటి నిలువ గరిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు. పనుల్లో నాణ్యత ఉండాలని, చెరువు కట్టలు పటిష్టంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో 105 చెరువులను స్వయంగా పరిశీలిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.
సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ పిపి మరియు పా కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, సింగరేణి అటవీశాఖ సలహాదారులు మోహన్ పరిగేన్, జీఎం సీపీపీ ఎ.మనోహర్, జీఎం (ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్రీ) సైదులు ఇంకా వివిధ విభాగాల అధికారులు, ఏరియాల నుంచి జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు తాడిచెట్టు జారి గీత కార్మికుడు మృతి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 30.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెలివేర్తి గ్రామానికి చెందిన కొమ్మగొని వెంకటేష్ వయసు 47 మృతి చెందారు ప్రతిరోజు లాగే తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడ్డారు స్థానికులు వెంటనే స్పందించి బోనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వెంకటేష్ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించినారు వెంకటేష్ కుటుంబం నిరుపేద కుటుంబ ం ఇద్దరు కుమారులు భార్య దిక్కులేని స్థితిలో కుటుంబం అనాధగా అయినది ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు స్థానికులు కోరుతున్నారు.


## ఘనంగా డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి 62వ జన్మదిన వేడుకలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 30.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి 62వ జన్మదిన వేడుకలు సందర్భంగా వారి అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు

# అనుమతులు లేని రెస్టారెంట్లో కుళ్ళిన బిర్యానీ.



- ఇదేంటని నిలదీసిన మహిళను బెదిరించిన రెస్టారెంట్ యజమాని.
- గూడెం లో అనుమతులు లేని రెస్టారెంట్లు.
- డ్రైనేజీ లను ఆక్రమించి రెస్టారెంటు కట్టడాలు.
- చోద్యం చూస్తూ పట్టించుకోని అధికారులు.
- పలు దిన పత్రికల్లో అక్రమ కట్టటం అని ఆనాడే తెలియజేసిన పట్టించుకోని అధికారులు.
- చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోండి అంటున్న ప్రజలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 30,**కొత్తగూడెం కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ లో బిర్యాని కలకలం. 27వ వార్డులో పోస్ట్ ఆఫీస్ సమీపంలోని సెయింట్ మేరీ స్కూల్ ఎదురుగా ఉన్న రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లో శుక్రవారం మధ్యాహ్నం బిర్యాని ప్రియులకు ఓ చేదు అనుభవం ఎదురయింది. పిల్లల తో బిర్యాని తిందామని వచ్చిన వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కుళ్ళిన బిర్యాని వడ్డించడంతో పిల్లలతో వచ్చిన తల్లి అవక్కయింది . నిలువ చేసిన మాంసంతో బిర్యాని తయారు చేసి వచ్చిన కస్టమర్లకు కళ్ళు కప్పి తాజా బిర్యానీ అని మోసం చేస్తున్న రెస్టారెంట్ నిర్వాహకులను నిలదీయగా కావాలంటే ఏమి కావాలో రెస్టారెంట్లో ఫ్రీగా తీసుకువెళ్లండి కానీ ఇక్కడ గొడవ చేయొద్దని ఘాటుగానే హెచ్చరించిన రెస్టారెంట్ యజమాని. కోటి రూపాయలు ఖర్చు చేసి రెస్టారెంట్ నిర్మించామని మీ బిర్యాని కుళ్ళిపోతే వేరే బిర్యాని ఫ్రీగా తీసుకువెళ్లండి అంటూ హుకుం జారీ చేసిన రెస్టారెంట్ యజమాని. దీంతో ఆగ్రహించిన మహిళ నేరుగా కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది. కుళ్ళిన మాంసం తో పురుగులు పట్టిన బిర్యానీ తిన్న కస్టమర్ యజమాన్యం ను నిలదీయగా నిర్లక్ష్యంపు సమాధానం ఇవ్వడం గమనార్హం. బిర్యానీలో స్పైసీ కోసం నాణ్యతలేని పదార్థాలు కలుపుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం, ఇదేంటంటే ప్రశ్నించిన కస్టమర్లతో మీకు కావాలంటే ఎటువంటి బిర్యానీ అయినా డబ్బులు లేకుండా తీసుకువెళ్లండి అంతేగాని మమ్మల్ని ప్రశ్నించొద్దు అంటూ యాజమాన్యం హుకుం. గతంలో పలు రెస్టారెంట్ లపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేసి జరిమానా విధించిన పరిస్థితులు, మరి కొన్ని రెస్టారెంట్లను సీజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. డ్రైనేజీ పై అక్రమ నిర్మాణం నిర్మించిన రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఇంత వరుకు ఏ అధికారి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

మురికి కాలువ పై రోజు అపరిశుద్ధ ప్రాంతంలో దూర్వసనతో అక్కడే వంటలు చేయటం కస్టమర్ల ఆరోగ్యం తో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డ్రైనేజీ పైనే అక్రమ నిర్మాణం తో వాహనాల పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్న వాహనదారులు..రాజకీయ నాయకులు అండదండలతో అర్ధరాత్రి వరకు రెస్టారెంట్ ఓపెన్ చేసి ఉండటం, పార్కింగ్ వాహనాలు రోడ్ల పైకి రావడంతో నేషనల్ హైవే రోడ్డుపై ప్రయాణించే వాహనాలకు పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. రోడ్డుపై హెవీ వెహికల్స్ కు రోడ్డు కనిపించే పరిస్థితి లేకుండా యల్.ఈ.డి భారీ సెట్టింగ్స్ తో నిర్మించిన ఈ రెస్టారెంట్.ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ రెస్టారెంట్ పై చర్యలు తీసుకొని, ఇకమీదట ఇలా జరగకుండా తనిఖీలు ఎప్పటికప్పుడు చేయాలని, పట్టణ వాసులు కోరుతున్నారు. కుళ్ళిన మాంసం బిర్యానితో చేదు అనుభవం ఎదురైనా కుటుంబం కార్పొరేషన్ అధికారులకు ధైర్యంతో ఫిర్యాదు చేసిన మహిళను అభినందిస్తున్న పలువురు మాంసపు బిర్యానీ ప్రియులు. ఇప్పటికైనా రెస్టారెంట్ పై దాడులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న పట్టణ ప్రజలు. ఇప్పుడైనా అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



# విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేయాలి....



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 300 మంది వాలంటీర్లకు 12 రోజుల పాటు ఆపదమిత్ర శిక్షణ
- ప్రమాదాల సమాచారం అందించేందుకు కలెక్టరేట్ లో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్
- ఆపద మిత్రలు వారి పరిధిలో ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలి
- జిల్లా అధికారులు, ఆపద మిత్రలతో విపత్తుల నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే 30:**విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేస్తే ప్రజల ప్రాణ, విలువైన, ముఖ్యమైన పత్రాలు నష్టపోకుండా నివారించవచ్చని, ఎప్పుడూ కూడా ఆలోచనతో ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆపద మిత్రలకు విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ మొదటి తారీఖు వరకు వచ్చిన వరదల కారణంగా నగరం ఆపదలో చిక్కుకుందని, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అద్భుతంగా పని చేయడంతో అతి తక్కువ ప్రాణ నష్టంతో బయటపడి, 15 రోజుల వ్యవధిలో సాధారణ పరిస్థితులను పున:రుద్ధరించగలిగామని తెలిపారు.

మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ప్రస్తుతం ట్రాక్ చేస్తున్నామని, వరదల సమయంలో గ్రామం నుంచి జిల్లా వరకు వివిధ స్థాయిలలో వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం అందిస్తామని అన్నారు.

రాబోయే బుధవారం మండల స్థాయిలో ఆపదమిత్రల పరిచయ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ప్రమాదాల సమాచారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1077 కు అందిన వెంటనే కంట్రోల్ రూమ్ నుంచి విపత్కర పరిస్థితులపై సంబంధిత ప్రాంతాలకు సమాచారం అందుతుందని, అక్కడ రెస్క్యూ బృందాలతో పాటు ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు వెళ్లి విపత్తు నిర్వహణలో విధులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు.

ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు.

ప్రమాదాల పట్ల ప్రజలలో ఉన్న నిర్లక్ష్యవైఖరి తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అధికారులు హెచ్చరించి నప్పటికీ ఇండ్లు ఖాళీ చేయకుండా ఉండటం వల్ల కొంత మేర ఇబ్బందులు ఏర్పడ్డాయని, రాబోయే రోజులలో ఇటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు కాకుండా చూడాలని అన్నారు.

ఆపద మిత్రలు ప్రజలతో భాగస్వామ్యం కావాలని అన్నారు. విపత్తు వచ్చే ప్రాంతాల్లోని ఇండ్లకు జిప్ లాక్ బ్యాగులు ముందస్తుగానే పంపిణీ చేయాలని, ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో పెట్టి ప్రజలు రెడీగా ఉండాలని, ప్రభుత్వం నుంచి అలర్ట్ రాగానే ఖాళీ చేసేలా సిద్ధం చేయాలని అన్నారు.

ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందస్తుగానే గుర్తిస్తున్నా మని, రిలీఫ్ సెంటర్ లలో బాత్రూం మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామని, ప్రతి గ్రామంలో రిలీఫ్ సెంటర్ ఎక్కడ ఉంటుందో ఆపద మిత్రలకు అవగాహన ఉండాలని అన్నారు.

ప్రమాదం వచ్చినప్పుడు సైనికులు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజలను కాపాడ్తారని, అదే విధంగా ధైర్యంగా ప్రజలను రక్షించేందుకు ముందుకు వచ్చిన ఆపద మిత్రలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఆపద మిత్రలకు అవసరమైన సేఫ్టీ జాకెట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో ఇతరులను కాపాడే ప్రయత్నం ప్రణాళిక బద్ధంగా చేయాలని, విపత్తు సమయంలో ప్రజలలో గాబరా తగ్గించాలని, ముందుగా వారితో పరిచయం ఉంటేనే ఇది సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.

ఆపద మిత్రలు వారి మండలం పరిధిలోని తహసిల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, ఇతర మండల అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉండేలా ఆదేశాలు జారీ చేశామని, నీటి వనరులు, పెద్ద చెరువుల సమీపంలో ఉన్న గ్రామాల్లో ముందుగా బోట్ లు, తెప్పలు అందుబాటులో పెట్టాలని అన్నారు.

ఆపద మిత్రలకు శిక్షణ అందించిన ట్రైయినర్స్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 3 బ్యాచ్ లలో 12 రోజుల పాటు 300 మంది వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ అందించామని, వీరికి ఇన్సూరెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆపద మిత్ర శిక్షణ క్రింద వాలంటీర్లకు అగ్ని మాపక శాఖ, సింగరేణి, నీటిపారుదల, వివిధ శాఖల క్రింద రిసోర్స్ పర్సన్స్ తో శిక్షణ అందించామని తెలిపారు.

12 రోజుల్లో 300 మంది వాలంటీర్లకు 10 రోజుల పాటు తరగతి గదులలో, 2 రోజుల పాటు గ్రామానికి తీసుకుని వెళ్లి క్షేత్రస్థాయి ఎక్కడి నుంచి వరద వస్తుంది, ఏ ప్రాంతాలు ఎక్కువ ప్రభావం చెందుతాయి, వృద్ధులు, పిల్లలు ఎక్కడ ఉన్నారు వంటి పలు అంశాలతో శిక్షణ అందించామని, అదే విధంగా గ్రామ మ్యాప్ తయారు చేశామని అన్నారు.

విపత్తు సమయంలో ప్రమాదం జరిగే ప్రాంతాల వివరాలు ఆపద మిత్రలు తెలియ జేస్తే అక్కడ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో విద్యుత్ తీగలు తెగి పడే ప్రమాదం ఉన్నందున రెస్క్యూ జరిగే ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు.

అనంతరం ఆపద మిత్రలు 12 రోజులపాటు తమకు అందించిన శిక్షణ వివరాలు, గత ఏడాది వచ్చిన వరదల సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వివరాలను కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా ఆపద మిత్రలకు కలెక్టర్ మెటీరియల్ పంపిణీ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలు అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఎండ తీవ్రతను తట్టుకునేలా ప్రతి గ్యాలరీ లో కూలర్లు ఏర్పాటు
- పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి:**జూన్ 2న జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. వాతావరణ పరిస్థితులను బట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వేదికను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు. వేడుకలకు సౌండ్ సిస్టం ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, విఐపి, ప్రజలకు, విద్యార్థులకు గ్యాలరీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆహ్వానం అందాలని అన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి మినట్ టు మినట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరణ, జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ గీతం ఆలాపన, ముఖ్య అతిథి సందేశం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన పక్కాగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు.

అవతరణ వేడుకలకు వచ్చే ప్రజలకు, పిల్లలకు ఎండ తగలకుండా పూర్తి స్థాయిలో టెంట్ వేయాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని అన్ని గ్యాలరీ లలో వేడిని తట్టుకునేలా కూలర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులు ఉంటే అందుకు తగ్గ ముందస్తు చర్యలు తీసుకోవాలని వివరించారు. వి.ఐ.పి లకు ప్రత్యేకంగా రిఫ్రెష్మెంట్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, వేడుకలకు వచ్చే ప్రజలకు కూడా రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలని, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, ప్రెస్ గ్యాలరీ, త్రాగునీరు, పండ్లు ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు.

జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో పద్మశ్రీ, పోలీస్ అడ్మిన్ ఆర్ఐ కామరాజు, అర్బన్ తహసిల్దార్ సైదులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఐ

# ఒకే దేశం ఒకే ఎన్నిక తో ప్రజలకు ఎన్నో లాభాలు...

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కట్ పల్లి గ్రామం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 30.** మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాలలో వివిధ సందర్భాలలో ఎలక్షన్లు జరగడం వల్ల ప్రజా ప్రతినిధులు ప్రజలకు చేయవలసిన పనులను పక్కనపెట్టి ఎలక్షన్ల కోసమే పక్క రాష్ట్రం వెళ్లి తమ పార్టీని బలోపేతం కోసం పనిచేయడం వల్ల ఎంతో సమయం వృధా అయిపోతుందని, ఒకే దేశం ఒకే ఎన్నిక జరిగితే తర్వాత నాలుగున్నర సంవత్సరాలు ప్రజల బాగోగులు చూసుకోవడానికి సమయం కేటాయించగలుగుతారని పేర్కొన్నారు. ఎలక్షన్ల కోసం విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులపై కూడా ఈ భారం పడడంతో భవిష్యత్తు తరాలపై ప్రభావం చూపుతుందనే ఉద్దేశంతోనే ప్రధాని నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక అనే నిర్ణయాన్ని తీసుకువచ్చారని మీడియా ద్వారా తెలిపారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,(వెంకటేష్) మే 30,ఉపాధి హామీ పథకాన్నిపేదలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం టేకులపల్లి మండలం కొప్పురాయి గ్రామ పంచాయతీ రాజారామ్ తండాలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉపాధి శ్రామికులకు రాజారామ్ తండా నందు 100 బాస్కెట్లు (బొచ్చులు), 60 గడ్డపారులు పంపిణీ చేశారు. అలాగే బోడు గ్రామ పంచాయతీ బోడు గ్రామం నందు పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 100 బొచ్చులు, 60 గడ్డపారలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాది హామీ పథకం పేదలకు మంచి వరమని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతిరోజు ప్రతి శ్రామికుడు రూ.307 పనిని ఖచ్చితంగా కొలతల ప్రకారం చేయాలన్నారు. మండలంలో బోరు బావి ఉన్న ప్రతి రైతు విధిగా ఫారం పాండ్ పనులు వారి భూముల్లో నిర్మించుకుని ఆర్థికంగా పురోగతి చెందాలని ఆకాంక్షించారు. పండ్ల తోటలు పెంపకం, మునగ సాగు, చేప పిల్లల పెంపకం, పశువులకు, మేకలకు షెడ్లు ఉపాధి హామీ నుంచి ఇస్తున్నందున మండలంలో ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి శ్రామికుడు తప్పక ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.

## ప్రాణం ఖరీదు రెండు లక్షల 50 వేల... ఇది దారుణం .. సిపిఎం



నక్కపల్లి సి కే న్యూస్ మే 30 ఎస్.రాయవరం మండలం, రేవు పోలవరం గ్రామానికి సమీపంలో గల సాయి మెరైన్ రొయ్యల కంపెనీ లో గత బుధవారం అనుమాన స్పందంగా మరణించిన ఒరిస్సా రాష్ట్రం, కోరాపుట్ ప్రాంతానికి చెందిన పంతొమ్మిది సంవత్సరాల గిరిజన మహిళా కార్మికురాలు హులకా అనిత ప్రాణం ఖరీదు కు రెండు లక్షల యాభై వేల రూపాయలు లెక్క కట్టి కార్మిక రాలు తల్లి కి నష్టపరిహారం ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజేష్ తెలిపారు.

హులకా అనిత మరణానికి సాయి మెరైన్ కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంమే కారణమని, ఆమె అనారోగ్యానికి గురైతే మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడవలసిన యాజమాన్యం, సకాలంలో మెరుగైన వైద్యం అందించకుండా అనిత మరణానికి కారణమైందని ఆవేదన చెందారు,అనిత మరణం సాయి మెరైన్ కంపెనీ యాజమాన్యమే హత్య చేసినట్లు గా భావించాలని తెలిపారు.

వెంటనే కంపెనీ యాజమాన్యం పై పోలీసు వారు హత్యానేరం క్రింద కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కార్మికులకు రక్షణ కల్పించాలని,కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు,

అంతే కాకుండా అనిత ప్రాణానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఖరీదు కట్టడం అత్యంత దుర్మార్గమన్నారు.

ఎల్ జీ పాలిమర్స్, ఎస్ సేనిసా రసాయన కంపెనీ లో ప్రమాదాలు జరిగినప్పుడు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించారని,కోటవురట్ల కైలాస పట్నం మందు గుండు సామగ్రి తయారీ కంపెనీ లో ప్రమాదం జరిగి కార్మికులు మరణిస్తే పదిహేను లక్షలు నష్టపరిహారం చెల్లించారు, అటువంటిది ఒరిస్సా రాష్ట్రం నుండి పొట్టకూటికోసం వచ్చిన వలస కార్మికురాలు అనిత కుటుంబానికి రెండు లక్షల యాభై రూపాయలు మాత్రమే నష్టపరిహారం చెల్లించడం ఎంత వరకు సమంజసమని తెలిపారు.

స్వయానా రాష్ట్ర హోం శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గం, ఎస్.రాయవరం మండలం లో ఇంత దారుణమైన సంఘటన జరిగితే హోం శాఖ మంత్రి నేటికి స్పందించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

సాయి మెరైన్ కంపెనీ లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు.

ఈకార్యక్రమంలో చిరంజీవి, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు

## నక్కపల్లి లో ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



నక్కపల్లి సి కే న్యూస్ మే 30 సిఐటియు 55 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నక్కపల్లి సీఐటీయూ కార్యాలయం వద్ద శ్రీ నూకతాత ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఇసరపు నాగేశ్వరావు సిఐటియూ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలరాజు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం. రాజేష్ మాట్లాడుతూ 1970లో సీఐటీయూ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కార్మిక హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నదని నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడుతుందని దోపిడీ లేని సమాజం కోసం నిరంతరం కార్మికుల కోసం పనిచేస్తుందని మోడీ ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉండే కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికుల హక్కులకు,భంగం కలిగించే విధంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలు మార్చుతుందని ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కార్మికులందరినీ ఐక్యం చేసి జూలై 9వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని లేబర్ కోడ్స్ ను తిప్పికొట్టాలని కోరారు.

ఈ కార్యక్రమం లో నాగు, బుజ్జి, ప్రసాద్,రాజు, తాతాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి......

● రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
● అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ
● పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలి
● కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -30:అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ అని, ఆలాంటి వారిని ఉపేక్షించేది లేదని, అడవిని నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శనివారం మంత్రి, ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులి గుండాల ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పరిశీలించారు. పర్యాటకుల రవాణా కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వన విహారి బస్సు ను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు.

అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ తో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పులి గుండాల ప్రాజెక్టు చరిత్ర, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతి ని మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల క్రితం పులి గుండాల చుట్టు పక్కల గ్రామాలకు నీటి కరువు ఉండేదని, పులిగుండాల ప్రాజెక్టు నుండి ఇక్కడ ప్రజలు స్వయంగా కాలువ త్రవ్వుకొని చెరువులు నింపుకొని పంటలు పండించుకునే వారని పులిగుండాల ప్రాజెక్టునే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు జీవనాధారం అని తెలిపారు.

ప్రకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని అడవిని నరకటం అంటే దేశ ద్రోహం చేసిన దాని కంటే ఎక్కువ అని అడవి నరకొద్దు అన్నందుకే గతంలో రెండు సార్లు నేను ఓడిపోయానని, ఓడిపోయిన ఫర్వాలేదు కానీ అడవిని నరకొద్దని, నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు.

టూరిజం ఉంటేనే దేశాలు అభివృద్ధి చెందుతాయని, పులి గుండాల ప్రాజెక్టు కు పక్క రాష్ట్రాల నుండి ప్రజలు వచ్చేలా చూసి ఏకో టూరిజంగా అభివృద్ధి చెందేలా చూసుకోవాలని తెలిపారు. పులి గుండాల ప్రాజెక్టు ను సెంటర్ పాయింట్ చేసి అభివృద్ధి చేస్తే పల్లెలబాయి గుట్ట వరకు టూరిజం కోసం వచ్చిన ప్రజలు నేరుగా భద్రాచలం వెళ్ళి రాములోరిని దర్శించుకోవచ్చని అన్నారు. పకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని ఫారెస్ట్ ను నరికారని తెలిస్తే ఆ భాద్యత ఫారెస్ట్ అధికారులదే అని మంత్రి హెచ్చరించారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ డి. భీమా నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోదుగు ఆశీర్వాదంకు నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల నాయకులు..



హాజరైన ఉద్యమ నాయకులు కె.వి.కృష్ణారావు, నాసరయ్య..

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:తెలంగాణ తొలి ఉద్యమకారుడు, ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన నారపోగు ఆశీర్వాదం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాల చైర్మన్ పసుపులేటి నాసరయ్య హాజరై ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలు గురించి వారు కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో ఉద్యమకారుల వైరా నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ మాదినేని సత్యనారాయణ, వైరా టౌన్ వైస్ ప్రెసిడెంట్ పోశం శ్యామ్ కుమార్, శ్రావణ్, తల్లాడ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు రావుల గోపి గౌడ్, ఉద్యమకారులు రవి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మద్యం దందా పై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ చేయాలి

● మద్యం సిండికేట్ పై ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలి
● ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం సిండికేట్ కు అనుమతి ఇచ్చారా? అమ్ముడు పోయారా?
● సేవాలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి , (వెంకటేష్)మే 30, ఇల్లందు మండలం పోలారం గ్రామములో సేవాలాల్ సేన మండల స్థాయి ముఖ్యనాయకుల సమావేశం శుక్రవారం జరిగింది ఈ సమావేశానికి ఉద్దేశించి మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇల్లందు మండలంలో ఎక్సైజ్ అధికారులు మద్యం సిండికేటుకు అనుమతి ఇచ్చారా? లేకపోతే సిండికేట్ వ్యాపారులకు అమ్ముడు పోయారా? అని ప్రశ్నించారు మండలం లో ఏదెచ్చగా సిండికేట్ మద్యం దందా నడుస్తున్నప్పటికీ మామూళ్లకు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని సిండికేట్ దందా నడిపిస్తున్నారని ఆరోపించారు ఇలా మండలంలో ఉన్న ప్రజల సొమ్ము సిండికేట్ వ్యాపారుల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని దీనిపై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు1/70 యాక్టు, పీసా చట్టాలు ఆములలో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లా వెలిశాయని నిరక్షరాసులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారని ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో కుటుంబాలలో ఘర్షణలకు పాల్పడుతున్నారు. సిండికేట్ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని గతంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ తరఫున ఇల్లందు ఎక్సైజ్ శాఖ సిఐ కి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది మరియు ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయాన్ని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి చేసినప్పటికీ అధికారులు మాత్రం సిండికేట్ వ్యవస్థపై చర్యలు మాత్రం తీసుకోవడం లేదు ఇది దేనికి నిదర్శనం అనేది ఎక్సైజ్ శాఖ తెలపాలని అన్నారు బాధ్యత గల అధికారి పదవిలో ఉన్నవారు ప్రజల కోసం పనిచేయకుండా మామూళ్లకు జోకుతున్న వారికి వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మద్యం సిండికేట్ దందాపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి సిండికేట్ దందా నడుపుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయాన్ని తిరిగి సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తేజావత్ సురేష్ భూక్యా భాస్కర్ వాంకుడోత్ నాన్నక వాంకుడోత్ లాలు భూక్య సాయి లకావత్ బోడ కృష్ణ బానోత్ మోహన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# కోవర్టులు వారేనా

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొందరు ప్రత్యర్థులతో చేతులు కలిపి మన మధ్య కోవర్టులుగా ఉంటున్నారని అన్నారు. వాళ్ళ ప్రోత్సాహంతో హత్యా రాజకీయాలు చేస్తున్నారంటూ చంద్రబాబు మండిపడ్డారు. అందుకే తాను ఇప్పుడు ఎవరినీ నమ్మడం లేదన్నచంద్రబాబు నాయుడు ఇలాంటి తప్పుడు పనులు చేసే ఏ కార్యకర్తను కూడా వదిలిపెట్టనంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. ఎందుకంటే టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు, నేతలే హత్యకు గురవుతుండటం పార్టీ అధినేతకు ఆందోళన కలిగించే విషయమే. ఎందుకంటే వైసీపీ హయాంలో కంటే తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే టీడీపీ కార్యకర్తలు వరసగా హత్యకు గురి కావడం పట్ల చంద్రబాబు ఆందోళన చెందుతున్నట్లు కనపడుతుంది. ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి హత్య కేసులోనూ టీడీపీకి చెందిన వారే ఉన్నారని తేలింది. దీంతో పాటు ఒకే సామాజికవర్గానికి చెందిన వారి మధ్య తలెత్తిన విభేదాలు హత్యకు దారి తీశాయి. వీరయ్య చౌదరిని హత్య చేసింది వైసీపీ నేతలంటూ తొలుత ప్రచారం జరిగినా తర్వాత వారంతా టీడీపీలో ఉన్న వారే అని తేలడంతో పార్టీ అధినాయకత్వం అవాక్కయింది. అయితే కేవలం వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు, ఆధిపత్య పోరుతోనే ఈ హత్య జరిగిందని తెలిసిన తర్వాత మౌనం వహించక తప్పలేదు. చిన్న వయసులోనే వీరయ్య చౌదరి లాంటి నేతను కోల్పోవడంతో ఆవేదనలో ఉన్న అధినాయకత్వం నియోజకవర్గాల్లో మద్యం, ఇసుక, మైనింగ్ విషయాల్లోనే ఎక్కువ ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తించారు. ఇక ప్రత్యర్థులకు చుక్కలే పల్నాడు జిల్లాలో జంట హత్యలు... ఇక తాజాగా పల్నాడు జిల్లాలోనూ ఇద్దరు టీడీపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. ఈ హత్యకు కారణం టీడీపీ వారేనని తొలుత జిల్లా ఎస్పీ ప్రకటించినప్పటికీ తర్వాత పల్నాడు ప్రాంత వైసీపీ నేతలు పిన్నెల్లి సోదరులపై కేసు నమోదు చేశారు. అయితే దీనిని దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారంటున్నారు. తమ పార్టీకి చెందిన కార్యకర్తలు కోవర్టులుగా మారి ప్రత్యర్థి పార్టీల నేతలతో చేతులు కలుపుతూ హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు నమ్మారు. అందుకే ఈ హత్యల్లో నేరుగా వైసీపీ వారి ప్రమేయం లేకపోయినా పరోక్షంగా ఉందని భావించిన చంద్రబాబు పార్టీలో కోవర్టులున్నారంటూ వారికి వార్నింగ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. కేవలం కార్యకర్తలకు వార్నింగ్ ఇస్తేనే సరిపోతుందా? లేక నేతలకు కూడా కాస్త జాగ్రత్తగా ఉండాలని చెప్పాలి కదా? అన్న కామెంట్స్ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి.

# కృష్ణానదికి పోటెత్తున్న నీరు

**విజయవాడ, మే 30,** : నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో పాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. నైరుతి రుతుపవనాలు రాక ముందే కర్ణాటక మహారాష్ట్రలో అకాల వర్షాలు దంచి కొట్టాయి. వీటికి తోడు రుతుపవనాలు రావడంతోవర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో మే నెలలో కురిసిన అకాల వర్షాలు చెరువులు, నదులు ఎండిపోతున్నాయి. కొన్ని రోజులుగా కర్ణాటక, మహారాష్ట్ర,కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ భారీ వర్షాల కారణంగా కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. ప్రస్తుతం కృష్ణా నది పై ఉన్న జూరాల డ్యామ్ శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతుంది.వచ్చే ఎన్నికల్లోనూ మనదే జయం జూరాల ప్రాజెక్టుకు... తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న జూరాల ప్రాజెక్టు కు గత మూడు రోజులుగా వరద నీరు పోటెత్తుతుంది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 3,258 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 805 క్యూసెక్కులుగా ఉంది. కంటిన్యూగా వరద వస్తుండటంతో ప్రాజెక్టు నీటి నిల్వలు క్రమంగా పెరుగుతున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. జూరాల పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా.. ప్రస్తుతం 318.490 మీటర్లకు చేరుకుంది. అలాగే పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 5.928 టీఎంసీలుగా కొనసాగుతోంది. ప్రస్తుతం వస్తున్న వరద ఇలానే కొనసాగితే మరో వారం రోజుల్లో జూరాల డ్యామ్ పూర్తి స్థాయికి నిండి గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఇక ప్రత్యర్థులకు చుక్కలే ఎగువన కురుస్తున్న వర్షాలకు... ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఉప నదులకు వరద నీరు పోటెత్తడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద తాకిడి పెరిగింది. ప్రతి సంవత్సరం జులై నెలలో వరద ప్రారంభం అవ్వనుండగా ఈ సారి అకాల వర్షాల కారణంగా ముందస్తుగానే శ్రీశైలం డ్యామ్ కు వరద వచ్చి చేరుతుంది. నిన్న ఉదయానికి ఎగువ నుంచి 4,462 క్యూసెక్కుల వరద వస్తుండగా 19,070 క్యూసెక్కులు ఔట్ ఫ్లో దిగువకు వెళ్తుంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 817.20 అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి ముందస్తుగానే వరద ప్రారంభం కావడంతో అప్రమత్తమైన అధికారులు ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. దీంతో ఎగువ నుంచి వస్తున్న వరద కంటే దిగువకు వెళు _న్న ఔట్ ఫ్లో అధికంగా ఉందని అధికారులు తెలిపారు. మొత్తం మీద ఏపీ, తెలంగాణలలో ప్రాజెక్టులు జల కళను సంతరించుకున్నాయి.

# 12లోపు 15 వేలు

**ఒంగోలు, మే 30,** :తల్లికి వందనం పథకం అమలుపై కడప మహానాడులో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. బడులు తెరిచే లోపే ఈ స్కీమ్ ను అమలు చేస్తామన్నారాయన. ఇంట్లో ఎందరు పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం చెల్లిస్తామని మరోసారి స్పష్టం చేశారు చంద్రబాబు.

ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక సీమ్స్ లో తల్లికి వందనం ఒకటి. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం ద్వారా రూ.15వేల ఆర్థిక సాయం అందిస్తామంది. ఈ పథకాన్ని పాఠశాలల ప్రారంభానికి ముందే అమలు చేయాలని కూటమి సర్కార్ భావిస్తోందిజూన్ లో స్కూల్స్ తెరుచుకుంటాయి. ఆ లోపే అనగా జూన్ 12న ఈ పథకాన్ని అమలు చేయబోతున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. ఇన్నాళ్లు తల్లికి వందనం పథకం డబ్బులు ఎప్పుడు వస్తాయోనని ఎదురు చూస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఊరట లభించినట్లయింది. సీఎం చంద్రబాబే స్వయంగా జూన్ లో పథకాన్ని అమలు చేస్తామని చెప్పడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తల్లికి వందనం స్కీమ్ ద్వారా ప్రతీ విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఇస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామని చెప్పారు. దీంతో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ.. అంటే ఇంటర్ వరకూ చదివే పిల్లలందరికీ రూ.15వేలు చొప్పున వారి తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుంది.తల్లికి వందనం పథకం అమలు కోసం 2025-26 బడ్జెట్‌లో ప్రభుత్వం.. రూ.9407 కోట్లు కేటాయింపులు చేసింది. 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో సుమారు 69.16 లక్షల మంది ఈ పథకానికి అర్హులని విద్యాశాఖ తేల్చింది. తల్లికి వందనం పథకానికి అర్హులు కావాలంటే.. విద్యార్థులు కచ్చితంగా 75 శాతం అటెండెన్స్ నిబంధన పాటించాల్సి ఉంటుందని అధికారులు అంటున్నారు. వారికే దీన్ని వర్తింపజేయనున్నారని సమాచారం. వైసీపీ సర్కార్ అమ్మఒడి పేరుతో ఈ స్కీమ్ ను అమలు చేసింది. ఇంట్లో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా.. ఒకరు మాత్రమే ఈ పథకానికి అర్హులు. తాము అధికారంలోకి వచ్చాక ఇంట్లో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా వారందరికీ తల్లికి వందనం కింద రూ.15వేలు సాయం చేస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు. విద్యా వ్యవస్థను మెరుగుపరిచేలా, ఆర్థిక ఇబ్బందులతో విద్యార్థి చదువు ఆపేయకుండా ఈ స్కీమ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

# కడప మహానాడు సూపర్ సక్సెస్- తెలుగు తమ్ముళ్లలో జోష్

**కడప, మే 30,** : పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి కడప నగరంలో నిర్వహించిన మహానాడు సూపర్ సక్సెస్ అని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన మహానాడులతో పోలిస్తే కడప మహానాడు బెస్ట్ అంటున్నారు వారు. కడపలో మహానాడు ఎనౌన్స్ చేసినప్పటి నుంచి చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించిన తెలుగుదేశం అధిష్టానం కొన్ని కీలకమైన మార్పులను ఈసారి తీసుకొచ్చింది. దానికి తోడు వాతావరణ పరిస్థితులు కూడా కలిసి రావడంతో మహానాడు కారణం అంటున్నారు ఆర్గనైజర్స్. సాధారణంగా మహానాడు అంటేనే నేతల ప్రసంగాలతో నిండిపోతుంది. అధినేత దృష్టిలో పడాలని ప్రతీ నాయకుడూ వారిని పొగడ్తలతో ముంచుతూ ఊకదంపుడు ప్రసంగాలు చేస్తూ ఉంటారు. ఈసారి ఆర్గనైజర్స్ అలాంటి వాటికి చెక్ పెట్టారు. అధినేత చంద్రబాబు సహా వక్తలందరూ మహానాడు ఎజెండాకు మాత్రమే కట్టుబడి ఉన్నారు. మితిమీరిన పొగడ్తలు లేకుండా వారి ప్రసంగాలు సాగాయి.ఈసారి మహానాడు ఆర్గనైజింగ్ కమిటీల్లో ప్రధాన పాత్ర వహించింది ఎక్కువ శాతం యువకులే. ముఖ్యంగా లోకేష్ టీం ఈసారి ఆర్గనైజింగ్ బాధ్యతలు వహించింది. కడపలో తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో ఎలాగైనా దీన్ని సక్సెస్ చేసేలా ఎక్కడా సమన్వయ లోపాలు లేకుండా జాగ్రత్త వహించారు. ఎక్కడికక్కడ వాలంటీర్లకు బాధ్యతలు అప్పజెప్తూ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పెద్ద సంఖ్యలో వచ్చిన టిడిపి కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. దీనికోసం సాంకేతిక సహాయం ఎక్కువగా వాడుకున్నారు.ఈసారి మహానాడులో టెక్నాలజీని బలంగా వాడుకున్నారు ఆర్గనైజర్స్. ఎంతెలా అంటే సంప్రదాయబద్ధంగా ఎప్పుడూ ఏర్పాటు చేసే సీనియర్ ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ కూడా డిజిటల్ రూపంలో నిర్వహించారు. వాకీ టాకీలు డ్రోన్ల సాయంతో ఎక్కడ ఎవరికి ఇబ్బంది అనిపించినా వెంటనే అడ్రస్ చేస్తూ మూడు రోజుల పసుపు పండుగ సజావుగా సాగేలా జాగ్రత్తలు తీసుకున్నారు.ఇంతకుముందు జరిగిన వైజాగ్, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు మహానాడుల్లో




ప్రధానంగా కనిపించిన సమస్య ట్రాఫిక్.అవన్నీ టౌన్‌కి దగ్గర్లోనో సిటీ మధ్యనో జరగడంతో సాధారణ ప్రజలు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొనే వారు. కానీ కడపలో మాత్రం ఆ సమస్య ఎదురు కాలేదు. టౌన్‌కి ఏడు కిలోమీటర్ల దూరంలోని ఒక లూప్ లైన్‌లో మహానాడు ఏర్పాటు చేయడం వల్ల కడప ప్రజలు ఈ మూడు రోజులు ట్రాఫిక్ సమస్య వల్ల ఇబ్బందులు పడలేదు. ఈ మహానాడు ప్రత్యేకతల్లో ఇదొకటిగా చెప్పుకోవచ్చు.ఈ మహానాడులో కడప, రాయలసీమ అభివృద్ధికి పెద్దపేట వేసేలా నేతల ప్రసంగాలు సాగాయి. కడప స్టీల్ ప్లాంట్ పనులు మరో 10 రోజుల్లో మొదలుపెడతామని చంద్రబాబు స్వయంగా హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం బనకచర్ల నదుల అనుసంధానంపై మరోసారి భరోసా ఇచ్చారు. అంతేకాదు మహానాడు సంప్రదాయానికి వ్యతిరేకంగా భోజనాల్లో రాయలసీమ ప్రజల కోసం నాన్ వెజ్ ను చేర్చారు.

ఈసారి మహానాడు ఇంత సక్సెస్ కావడానికి ప్రధానమైన కారణం వాతావరణం. ఎన్టీఆర్ జన్మదినం మే 28 సందర్భంగా జరిగే మహానాడు ఎప్పుడూ వేసవి తాపానికి గురవుతూనే ఉంటుంది. రాజమండ్రి విజయవాడ ఒంగోలులో జరిగిన మహానాడు సమయంలో ఎండ వల్ల అందరూ తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. కానీ విచిత్రంగా ఈసారి కడప మహానాడుకు వాతావరణం పూర్తిగా అనుకూలించింది. 26వ తారీఖున వర్షం కురిసి నిర్వాహకులను భయపెట్టినా తర్వాత మూడు రోజులు ఆహ్లాదకర వాతావరణమే ఉండడంతో టిడిపి కార్యకర్తలు అందరూ చక్కటి వాతావరణంలో గడిపారు. వరుస స్పీచ్‌లు వినబడుతున్నా సభ ప్రాంగణం వదిలి ఎవరూ బయటికి వెళ్లలేదు. దానితో చివరి రోజున సభకు టిడిపి నేతలు ఊహించిన దానికంటే ఎక్కువ మంది పసుపు తమ్ముళు బహిరంగ సభకు హాజరై మహానాడు ను సూపర్ సక్సెస్ చేశారని పార్టీ అధినాయకత్వం సంతృప్తి గా ఉంది.

# కడప కో రూల్.. విజయవాడ కో రూలా...

**విజయవాడ, మే 30,** :
జిల్లాల పేర్ల వ్యవహారంలో వైసీపీ హయంలో జరిగిన పొరపాట్లే కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. ప్రజల అభిప్రాయాలతో సంబంధం లేకుండా జిల్లాల విభజన, వాటి పేర్లను నిర్ణయిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరిచేసే ప్రయత్నాలు చేయడం లేదు.వైసీపీ హయాంలో జిల్లాల విభజన, జిల్లాల పేర్ల మార్పులు విషయంలో నాటి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించింది. చారిత్రక నేపథ్యం, పురాతన వారసత్వం, స్థానిక ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా రాజకీయ కారణాలతో జిల్లాల విభజన ఎడాపెడా చే సేశారు.ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో అప్పట్లో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై కసరత్తు ప్రారంభించినపుడు ప్రధానంగా లోక్‌సభ నియోజక వర్గాలను ప్రాతిపదికగా చేసుకున్నారు. కడపను వైఎస్సార్ కడపగా మార్చిన ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లాను మాత్రం విస్మరించింది.ఈ క్రమంలో జిల్లాలు, స్థానిక మండలాల్లోని గ్రామాల్లో ప్రజలకు ఉన్న అనుబంధాలను పోగొట్టుకోవాల్సి వచ్చింది. పార్లమెంటు నియోజక వర్గాలు వేర్వేరుగా ఉన్నా ఉమ్మడి జిల్లాలకు మాత్రం ఐదారు దశాబ్దాలుగా కొనసాగుతూ వచ్చాయి. జిల్లాల సరిహద్దుల విభజనలో ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి.ఒక్కో జిల్లాలో సగటున 16-17 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండేవి. ఉదాహరణకు ఉమ్మడి కృష్ణా జిల్లాలో తూర్పు కృష్ణాలోని మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో 7 సెగ్మెంట్లు, విజయవాడ పార్లమెంటు పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండేవి.జిల్లాల ఏర్పాటులో తూర్పు కృష్ణాను కృష్ణా జిల్లాగా, విజయవాడను ఎన్టీఆర్ జిల్లాగా విభజించారు. జిల్లాలోని కైకలూరు, నూజివీడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఏలూరు పార్లమెంటు పరిధిలో ఉండేవి. దీంతో ఆ రెండు నియోజక వర్గాలను ఏలూరు జిల్లాలో కలిపేశారు. దీంతో కొల్లేరు ప్రాంతానికి కృష్ణా జిల్లాతో ఉన్న బంధం తెగిపోయింది. నూజివీడును విజయవాడకు దూరం చేసేశారు. చివరకు విజయవాడ నగరం పక్కనే ఉండే గన్నవరం విమానాశ్రయం కూడా కృష్ణా జిల్లాలో కలిసిపోయింది.విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ఉన్న విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజక వర్గాలతో పాటు మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ నియోజక వర్గాలతో ఎన్టీఆర్ జిల్లాగా కొత్త జిల్లాను వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది.విజయవాడ నగరానికి ఉన్న ఘనకీర్తిని మసకబార్చేలా వ్యవహరించారు. చారిత్రకంగా నదీతీరాల్లో విలసిల్లిన నగరాల్లో విజయవాడ ఒకటి. అందుబాటులో ఉన్న శాసనాల్లో శాతవాహనుల కాలం నుంచి విజయవాడ ప్రస్తావన చరిత్రలో ఉంది. కృష్ణానదికి ఉత్తరం వైపున ఉన్న విజయవాడ నగరం ప్రస్తావన అనే శాసనాల్లో వెలుగు చూసింది. చరిత్రలో కృష్ణానదీ తీరంలో విలసిల్లిన విజయవాడ నగరం ఘనమైన వారసత్వాన్ని లేకుండా చేశారు. రాజకీయంగా ప్రత్యర్థుల్ని ఇరకాటంలో పెట్టడానికే ఎన్టీఆర్ పేరును జిల్లాకు పెట్టేశారు.ఆంధ్రప్రదేశ్ చరిత్రలో విజయవాడ ప్రస్తావన శాతవాహనుల కాలం నుంచి శాసనాల్లో కనిపిస్తుంది. అయా కాలాలను బట్టి రకరకాల పేర్లతో విజయవాడ నగరాన్ని శాసనాల్లో ప్రస్తావించారు.అందుబాటులో ఉన్న చరిత్ర ఆధారాలతో మధ్యాంధ్ర యుగంలో ప్రముఖ శైవమత క్షేత్రాల్లో ఒకటిగా విజయవాడ నగరం ప్రసిద్ధి పొందింది. బెజవాడ పేరును ప్రస్తావిస్తూ ఆయా కాలాల్లో పాలకులు, మాండలీకులు నుంచి సామాన్యుల వరకు వేయించిన శాసనాల్లో విజయవాడ పేరును పలు రకాలుగా పేర్కొన్నారు.ఇలా బెజవాడచారిత్రకంగా ఇన్ని విధాలుగా వ్యవహరించబడి, చివరికి విజయవాడగా ప్రసిద్ధిపొందింది.ఇవి కాకుండా అమ్మవారిని కొలువైన బెజవాడను బీజవాటిక, బీజపురి, బెజ్జంవాడ, చోళరాజేంద్రపురం, అర్జునపురి, ఆంగ్లేయుల పాలనలో బ్లేజ్‌వాడగా కూడా పేర్కొన్నారు. బెజవాడ ఎండల్ని తాళలేక ఆంగ్లేయులు బ్లేజ్‌వాడగా పేర్కొన్నప్పటికీ బెజవాడ నామానికి దానికి సంబంధం లేదు.జిల్లాల విభజన సమయంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించిన సమయంలో విజయవాడ జిల్లాగా ప్రకటించాలని స్థానికులు, విద్యావంతులు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పట్లో దానిని వైసీపీ ఖాతరు చేయలేదు. రాజకీయ కారణాలతో టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరు తారక రామారావు పేరుతో జిల్లాను ఏర్పాటు చేశారు. అప్పటికే వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తొలగించుకునే క్రమంలో ఎన్టీఆర్ పేరుతో జిల్లా పేరును ప్రకటించారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఎన్టీఆర్ జన్మించిన కృష్ణా జిల్లాకు ఆయన పేరు పెట్టాల్సి ఉన్నా అప్పట్లో జగన్ ప్రభుత్వం అలా చేయలేదు.ఏపీలో టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లా, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లాలు ఉన్నాయి. మాజీ సీఎం వైఎస్ మరణం తర్వాత కడప జిల్లా పేరుకు ముందు వైఎస్సార్ పేరును చేర్చారు. జిల్లాల పునర్విభజన సమయంలో వైఎస్సార్ కడప కాస్త వైఎస్సార్ జిల్లాగా మారింది. విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ఏర్పాటైన జిల్లాకు మాత్రం ఎన్టీఆర్ పేరును పెట్టారు. మిగిలిన చోట్ల పార్లమెంటు నియోజక వర్గ కేంద్రాలతోనే జిల్లాలు ఏర్పాటు చేశారు. దీనిపై అభ్యంతరాలు వ్యక్తమైనా నాటి ప్రభుత్వం ఖాతరు చేయలేదు.కడపలో మహానాడు కార్యక్రమం ప్రారంభించడానికి ఒక్క రోజు ముందే వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడపగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్టీఆర్ జిల్లా పేరు విషయంలో మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఒకప్పుడు విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న విజయవాడ విమానాశ్రయాన్ని కూడా పక్క జిల్లాలోకి వెళ్లిపోయింది. కూటమి ప్రభుత్వంలో జిల్లా సరిహద్దులు, పేరు విషయంలో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు వచ్చినా పరిష్కృతం కాలేదు.జిల్లా పేర్లు మార్పు వెనుక ప్రభుత్వానికి దురుద్దేశాలు లేకుంటే,సెంటిమెంట్ ప్రకారం పాత జిల్లా పేర్లు కొనసాగించాలని కోరిక ఉంటే, విజయవాడ నగరానికి NTR జిల్లాగా కాకుండా, ఎన్టీఆర్ విజయవాడ జిల్లాగా పేరు మార్చాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. వైఎస్సార్ జిల్లా వైఎస్సార్ కడప జిల్లాగా మార్చినప్పుడు .. ఎన్టీఆర్ జిల్లాను NTRవిజయవాడ జిల్లాగా మారిస్తే తప్పేంటని షర్మిల ప్రశ్నించారు.

# రేషన్ వ్యవస్థలో మార్పులు

**రాజమండ్రి, మే 30,** :
వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ సరఫరా లో సమూల మార్పులు జరిగాయి. అప్పటివరకు డీలర్ల వద్ద అందిస్తున్న సరుకులు ఇంటింటా పంపిణీ చేయడం ప్రారంభించారు. తొలుత ఆ బాధ్యతను వలంటీర్లకు అప్పగించారు ఏపీలో రేషన్ కార్డు లబ్ధిదారులకు కీలక సూచనలు వచ్చాయి. జూన్ 1 నుంచి రేషన్ పంపిణీలో మార్పులు జరగబోతున్నాయి. ఇకనుంచి ఎండియూ వాహనాల ద్వారా కాకుండా పాత విధానంలోనే డీలర్ల వద్ద రేషన్ సరుకులు పొందాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులు, దివ్యాంగులకు మాత్రం ఇంటి వద్దకే సరుకులు తెచ్చి అందిస్తారు. అంతేకాకుండా ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు తెరిచి ఉంటాయని.. ఈ మార్పులను గమనించాలని ప్రభుత్వం చెబుతోంది. ఇదే విషయంపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. విజయవాడలో పర్యటించిన షాపులో ఈపాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఎం డి యు వాహనాలను రద్దు చేశామని.. బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 29,760 రేషన్ డిపోల ద్వారా సరుకులు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ సరఫరా లో సమూల మార్పులు జరిగాయి. అప్పటివరకు డీలర్ల వద్ద అందిస్తున్న సరుకులు ఇంటింటా పంపిణీ చేయడం ప్రారంభించారు. తొలుత ఆ బాధ్యతను వలంటీర్లకు అప్పగించారు. అయితే రేషన్ ఇంటింటా సరఫరాకు గాను ఎండియు వాహనాలను తెరపైకి తెచ్చారు. ప్రతినెలా ఈ వాహనాలకు రూ.21 వేలను ప్రభుత్వం చెల్లించేది. అయితే డీలర్లకు కమిషన్ తో పాటు ఎండియు వాహనదారులకు సైతం భారీగా అద్దెలు చెల్లించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ ఐదేళ్లలో ఎండియు వాహనాలకే దాదాపు 500 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశారు. అయితే ఈ విధానంపై అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. ఎండియు వాహనాల ద్వారా భారీగా బియ్యం పక్కదారి పట్టినట్లు విమర్శలు ఉన్నాయి. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పాత విధానంలోనే రేషన్ అందించేందుకు నిర్ణయించింది. ఎండియు వాహనాలవినియోగానికి సంబంధించి కూటమి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ నెల నుంచి ఎండియు వాహనాల ద్వారా రేషన్ సరఫరా ఉండదని తేల్చి చెప్పింది. పాత విధానంలోనే రేషన్ డీలర్ల ద్వారా డిపోల వద్ద రేషన్ విడిపించుకోవాలని సూచించింది. అందుకు సంబంధించి సమయపాలన కూడా అమలు చేయనుంది. ఈ మేరకు మంత్రి నాదెండ్ల మనోహర్ దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే వాహనాల ద్వారా రేషన్ అందించేవారని.. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఈ మార్పు చేసినట్లు తెలిపారు. ఇకనుంచి రేషన్ డిపోల ద్వారా ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ అందించనున్నట్లు మంత్రి ప్రకటించారు.మరోవైపు ఎండియు వాహనదారులు తీవ్ర ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వారి విషయంలో కూడా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎండియు వాహనాలు కొనుగోలు చేసిన వారు ఇబ్బంది పడకుండా.. వారు కట్టిన పది శాతం డబ్బులు పోను.. మిగిలిన డబ్బులను కార్పొరేషన్ ద్వారా కట్టి వాహనాలు వారికి అప్పగిస్తామని చెప్పారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# ఎందుకీ ఛాతీలో మంట?

**సమస్య: నాకు రాత్రి పడుకున్న తర్వాత రెండు గంటలకు గొంతులోకి ఆమ్లం వచ్చి, ఛాతీలో మంటగా అనిపిస్తుంటుంది. ఎండోస్కోపీ చేయిస్తే హయటస్ హెర్నియా ఉందని చెప్పారు. ఇదేం సమస్య? ఎలా తగ్గుతుంది?**

సలహా: ఛాతీ, కడుపు భాగాలను వేరు చేసే దయాఫ్రం పొరలోని రంధ్రం గుండా జీర్ణాశయంలోని కొంత భాగం ఛాతీలోకి చొచ్చుకురావటాన్ని హయటస్ హెర్నియా అంటారు. ఇది దయాఫ్రం లోపంతో ముడిపడిన సమస్య. గొంతులోకి ఆమ్లం ఎగదన్నుకు రావటం (జీఈఆర్డీ) అనేది మరో సమస్య. ఇవి రెండూ ఒకదాంతో మరొటి ముడిపడి ఉంటాయి. చాలామందిలో రెండూ కలిసి కనిపిస్తుంటాయి. ఛాతీలో మంట, పులి తేన్పులు, జీర్ణాశయంలోంచి గొంతులోకి ఆహార పదార్థాలు రావటం రెండు సమస్యల్లోనూ కనిపి స్తుంటాయి. హయటస్ హెర్నియాతో జీఈఆర్డీ లక్షణాలూ ఉద్ధృతం కావొచ్చు. ఇందులో మింగటంలో ఇబ్బంది, కొద్దిగా తినగానే కడుపు నిండినట్టు అని పించటం వంటివీ ఉంటాయి. పెద్ద హెర్నియాల్లోనైతే ఆయాసమూ రావొచ్చు. సాధారణంగా చిన్న హయటస్ హెర్నియాల్లో లక్షణాలేవీ ఉండవు. గ్యాస్ట్రోస్కోపీ పరీక్ష చేసినప్పుడు యాదృచ్ఛికంగా బయటపడుతుంటుంది. జీఈఆర్డీ, హయటస్ హెర్నియా నిర్ధారణకు అన్నవాహిక కండరాల కదలికల వేగాన్ని తెలిపే మానోమెట్రీ, ఆమ్లం మోతాదులను వివరించే పీహెచ్ స్టడీస్ పరీక్షలు తోడ్పడతాయి. హయటస్ హెర్నియా నిర్ధరణకు బేరియం ద్రవాన్ని తాగించి ఎక్స్‌రే తీయాల్సి ఉంటుంది కూడా. రెండు సమస్యలకూ చికిత్స దాదాపు ఒకేలా ఉంటుంది. అన్నింటికన్నా జీవనశైలి మార్పులు ముఖ్యం. తక్కువ తక్కువగా తినాలి. మసాలా, నూనె, పుల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలి. పొగ, మద్యం అలవాట్లుంటే మానెయ్యాలి. తిన్న వెంటనే పడుకోవద్దు. పడుకున్నప్పుడు తల కింద కాస్త ఎత్తు దిండు పెట్టుకోవాలి. బరువు అదుపులో ఉంచుకోవాలి. ఆమ్ల ఉత్పత్తిని తగ్గించే ఒమిప్రజోల్ వంటి పీపీఐ రకం మందులు, ఆమ్లం మోతాదులను తగ్గించే ఫామోటిడిన్ వంటి హెచ్2 బ్లాకర్స్, జీర్ణాశయం నుంచి త్వరగా ఆహారం కిందికి వెళ్లేలా చేసే డామ్‌పెరిడోన్ వంటి ప్రొకైనెటిక్స్, ఛాతీలో మంటను తక్షణం తగ్గించే యాంటాసిడ్స్ మేలు చేస్తాయి. వీటితో ఉపశమనం కలగకపోతే శస్త్రచికిత్స అవసరమవుతుంది. జీర్ణాశయం, అన్నవాహిక కలిసే చోట ఉండే కండర వలయాన్ని బిగుతుగా చేసే నిసెన్ ఫండోప్లికేషన్ ప్రక్రియ రెండు సమస్యలకూ ఉపయోగపడుతుంది. హయటస్ హెర్నియాతో పుండ్లు, రక్తస్రావం, అన్నవాహిక లోపలి మార్గం కుంచించుకోవటం వంటివి తలెత్తితే ఎండోస్కోపిక్ పద్ధతితో లేదా శస్త్రచికిత్సతో సరిచేయాల్సి ఉంటుంది.



## ఆధ్యాత్మికం : ఇంట్లో కర్పూరం వెలిగిస్తే నెగెటివ్ ఎనర్జీ పోతుందా..

# కర్పూరానికి అంత శక్తి ఉందా..?

*హిందువులు పూజలు చేస్తుంటారు. కొంతమంది రోజు పూజ చేస్తారు.. మరికొందరు వారానికొకసారి .. ఇంకొందరు .. పండగకో.. పబ్బానికోచేస్తారు. పూజ చివరిలో కర్పూరం వెలిగిస్తారు. ఆధ్యాత్మిక గ్రంధాల ప్రకారం.. హారతి ఇచ్చిన తరువాతనే పూజ సంపూర్ణంగా ముగిసిందని భావిస్తారు. పూజలో కర్పూర హారతికి ఎందుకు అంత ప్రాధాన్యత ఉందో తెలుసుకుందాం..*


పూజ చేసేటప్పుడు ఉపయోగించే వస్తువులన్నింటికి శాస్త్రీయ పరంగా.. ఆరోగ్య పరంగా కూడా చాలాఉపయోగాలున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

పూజలో కర్పూరం వెలిగించడం వలన ఇంట్లో ఉండే హానికరమైన బ్యాక్టీరియా నశిస్తుంది. అంతే కాకుండా ఇంట్లో ప్రతికూల శక్తి పాజిటివ్?గా మారుతుందని పండితులు చెబుతున్నారు.

ఆయుర్వేద వైద్యంలో కర్పూరానికి ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. సహజ సిద్ద పద్దతిలో దీనికి తయారు చేసేవారు ఆవుపేడను.. మోదుగు.. జమ్మి.. రావి.. పుల్లలను .. ఉపయోగిస్తారు. వీటిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. వీటితో తయారు చేసిన కర్పూరం పొగ... పీల్చితే శ్వాశకోస వ్యాధులకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. మరో ముఖ్య విషయం ఏంటంటే.. కర్పూరాన్ని మెత్తగా మిక్సీ చేసి.. నీటిలో కలిపి నేలను తుడిస్తే చీమలు... బ్యాక్టీరియా .. ఇతర హాని కీటకాలు ఉండవు. ఇంట్లో కర్పూరాన్ని గాజు పాత్రలో ఉంచడం వల్ల స్వచ్ఛమైన గాలి ప్రసరిస్తుందని చెబుతున్నారు. ప్రతి రోజు కర్పూరాన్ని వెలిగించడం వలన ఇంట్లో ఉండే చెడుగాలి బయటకు వెళ్లి పర్యావరణం స్వచ్ఛంగా మారుతుంది.కర్పూరాన్ని వెలిగించడం వలన గాలిలో ఆక్సిజన్ శాతం పెరుగుతుంది. అందుకే కలుషిత ప్రాంతాలలో నివసించే ప్రజలు వ్యాధులను నివారించడానికి కర్పూరాన్ని వెలిగించాలని చెబుతున్నారు.

సహజంగా రాత్రి సమయంలో ప్రతికూల శక్తులు తిరుగుతుంటాయని పండితులు చెబుతుంటారు. ఆధ్యాత్మిక నిపుణులు తెలిపిన వివరాలప్రకారం సాయంత్రం కర్పూరం వెలిగిస్తే.. ఆ పొగ ప్రభావంతో ఇంట్లోకి అలాంటి రావని నమ్ముతుంటారు.


# ఇది తింటే ఎక్కువకాలం బతుకుతారు...
# అమెరికాలోని వెర్మోంట్ యూనివర్సిటీ పరిశోధకులు




హైటెక్? యుగంలో పొద్దున లేచిన దగ్గరి నుంచి పడుకోనేంత వరకు బిజీ..బీజీ.. ఈ లైఫ్? లో వేళకాని వేళల్లో ఆహారం తీసుకోవడం, వ్యాయామానికి దూరంగా ఉండటం మొదలైన కారణాలతో చాలామంది బరువు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక బరువు కారణంగా ఊబకాయ సమస్యలు తలెత్తి జీవితాంతం అనారోగ్యంతో బాధపడుతూనే ఉంటున్నారు. అలాంటి వాళ్లు పండుమిర్చి తింటే బరువు తగ్గడంతో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందంటున్నారు పరిశోధకులు. పండు మిరపకాయలను తరచూ తినడం వల్ల అధిక బరువు తగ్గించుకోవచ్చని అమెరికాలోని వెర్మోంట్ యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు.. పదహారు వేల మందిపై పరిశోధనలు చేసిన సైంటిస్టులుతరచూ పండు మిరపకాయలు తినడం వల్ల బరువు తగ్గుతారని నిర్ధారించారు.

అంతేకాదు ఇవి తినడం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. దీనిలో ఉండే క్యాప్సైసిన్ అనే పదార్థం యాంటీ ఆక్సిడెంట్ పని చేసి శరీరంలోని బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేస్తుంది. దీని ద్వారా మనిషి ఆయుష్షు కూడా పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు.

# బాలీవుడ్ మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తున్న డ్రాగన్ బ్యూటీ..?



ఒక్క సినిమా హీరోయిన్ ఫేట్ మార్చేస్తుంది అని చాలా మంది కథానాయికల కెరీర్ లో ప్రూవ్ అయ్యింది. ఇప్పుడు అదే తరహాలో ఒక హీరోయిన్ ని ఓవర్ నైట్ స్టార్ ని చేసింది. అంతకుముందు నుంచి సినిమాలు చేస్తున్నా కూడా ఒక సినిమాలో అది కూడా ఆమె చేసిన సెకండ్ హీరోయిన్ రోల్ తో సూపర్ పాపులర్ అయ్యింది. ఇంతకీ ఎవరా హీరోయిన్ అంటే డ్రాగన్ బ్యూటీ కయదు లోహార్ అని తెలుస్తుంది. కోలీవుడ్ లో పలు సినిమాల్లో నటించిన అమ్మడు శ్రీవిష్ణు చేసిన అల్లూరి సినిమాలో హీరోయిన్ గా చేసింది.ఐతే అప్పుడు అసలేమాత్రం జనాల దృష్టిలో పడని కయదు రీసెంట్ గా ప్రదీప్ రంగనాథ్ చేసిన డ్రాగన్ సినిమాతో అదరగొట్టేసింది. సినిమాలో ప్రదీప్ ఫస్ట్ హాఫ్ అనుపమని లవ్ చేస్తాడు సెకండ్ హాఫ్ లో కయదుతో పెళ్లికి రెడీ అవుతాడు. డ్రాగన్ సినిమాలో కయదు ఎంట్రీ మామూలుగానే అనిపించినా సినిమా నడుస్తున్నా కొద్దీ ఆమె నచ్చేస్తుంది. ఒకదశలో కయదుతో ప్రేమలో పడేలా చేస్తుంది. ఇక అమ్మడి గ్లామర్ షోకి కూడా కుర్రాళ్లు ఫిదా అయిపోయారు. సో అలా కయదు లోహార్ డ్రాగన్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా రిలీజ్ తర్వాత ఆమె సోషల్ మీడియా ఫాలోవర్స్ కూడా బీభత్సంగా పెరిగారు.

మరోపక్క కయదు లోహార్ తెలుగులో విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఆ సినిమాతో అమ్మడు మరోసారి తెలుగు ఆడియన్స్ ముందుకు వస్తుంది. ఐతే సౌత్ ఆడియన్స్ ని ఎప్పటికప్పుడు వాచ్ చేస్తున్న ముంబై మేకర్స్ కయదు మీద ఉన్న ఈ బజ్ చూసి ఆమెని అక్కడ సినిమాల్లోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారట. ఓ విధంగా ఇది గొప్ప విషయమని చెప్పొచ్చు.డ్రాగన్ సినిమాతో కయదు నిజంగానే తన సత్తా చాటి అదరగొట్టే ఛాన్స్ లు అందుకుంటుంది. అమ్మడు ఇటు సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఛాన్స్ అందుకుంటే మాత్రం అక్కడ ఆడియన్స్ ని కూడా తన బుట్టలో వేసుకునే ప్రయత్నం చేస్తుందని చెప్పొచ్చు. నిజంగానే కయదు బాలీవుడ్ షిఫ్ట్ అయితే మాత్రం అక్కడే టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ లు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



**భీకరమైన ట్విస్ట్‌తో కూడిన శ్రీముఖి ఎత్నిక్ లుక్ టోటల్ విన్**




**మేఘా శుక్లా ఆరాధ్య డ్రెస్ లుక్ లో నెయిల్స్ వేసింది**

## సూపర్‌స్టార్ రజనీకాంత్ రేంజ్ ఎంతో తెలుసా?

సూపర్ స్టార్ రజనీకాంత్ పారితోషికం రేంజ్ గురించి అభిమానుల్లో చాలా చర్చ సాగుతోంది. ఆయన ఒక్కో చిత్రానికి 300 కోట్ల పారితోషికం అందుకుంటున్నారని ప్రచారమైంది. అయితే అతడు 'కూలీ' చిత్రానికి ఎంత మొత్తం అందుకుంటున్నారు? అంటే.. దీనికి జవాబు దొరికింది. రజనీ ముందస్తుగా అందుకుంటున్న పారితోషికం రేంజ్ 150 కోట్లు. ఆపై సినిమా థియేటర్లలో విడుదలై, బాగా ఆడితే లాభాల నుంచి వాటా అందుతుంది. జైలర్ బ్లాక్ బస్టర్ హిట్ అయింది గనుక లాభాల నుంచి వాటా అందుకున్నారు. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన కూలీకి ఇండస్ట్రీలో బజ్ ఒక రేంజులో ఉంది. ఈ చిత్రంలో రజనీతో పాటు నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్ లాంటి క్రేజీ స్టార్లు నటించడం కూడా బిజినెస్ రేంజ్ పెరగడానికి కారణమైంది.

ఇప్పటికే ఓటీటీ, శాటిలైట్, మ్యూజిక్ రైట్స్ రూపంలో ఈ సినిమా నిర్మాతలు భారీగా ఆర్జించారు. ఆగస్టులో రిలీజ్ కి రానున్న కూలీ కోసం లోకేష్ చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. దానికి తగ్గట్టుగానే కనగరాజ్ 'కూలీ' కోసం రూ. 50 కోట్ల పారితోషికం అందుకున్నారని తెలుస్తోంది. రజనీ, లోకేష్ ఇద్దరికీ ఆల్ టైమ్ బెస్ట్ పారితోషికలు అందాయి.ఇక ఈ సినిమా కోసం రజనీ– లోకేష్ పారితోషికాలు కలుపుకుంటే 200 కోట్లు కాగా, మరో 150 కోట్లు సినిమా మేకింగ్ కోసం కేటాయించిన బడ్జెట్. మరో 25 కోట్లు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. ఓవరాల్ గా కూలీ సినిమా కోసం సన్ పిక్చర్స్ సంస్థ దాదాపు 375 కోట్ల బడ్జెట్ ని పెడుతోంది. 'కూలీ' డిజిటల్ రైట్స్ –130 కోట్లు, శాటిలైట్– 90 కోట్లు, మ్యూజిక్ రైట్స్ –20 కోట్లు పలికాయి. 240 కోట్లు నాన్ థియేట్రికల్ రూపంలో



దక్కింది. అయితే థియేట్రికల్ గా 150 కోట్లు వసూలు చేస్తే ఈ సినిమా సురక్షిత స్థానానికి చేరుకున్నట్టు. 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదలవుతోంది.

# సాయి పల్లవి ఒట్టు పెట్టుకుందా?



సాయి పల్లవి ఫోకస్ అంతా రామాయణంపైనే పెట్టిందా? ఆ సినిమా పూర్తి చేసే వరకూ మరో తెలుగు సినిమా కమిట్ అవ్వదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ఈ ఏడాది అమ్మడు 'తండేల్' సినిమాతో భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. అప్పటికే 'రామాయణం' సెట్స్ లో ఉంది. 'తండేల్' అన్నది ఎప్పుడో ఇచ్చిన కమిట్ మెంట్ కావడంతో? ఎలాగూ ఆ చిత్రాన్ని పూర్తి చేసింది. అయితే ఆ తర్వాత మళ్లీ కొత్త సినిమాకి మాత్రం కమిట్ అవ్వలేదు. ప్రస్తుతం బాలీవుడ్ లో చేస్తోన్న 'రామాయణం' షూటింగ్ లోనే బిజీగా ఉంది. ఇప్పటికే తొలి భాగం షూటింగ్ పూర్తయింది. దానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. ఏకధాటిగా రామాయణం రెండవ భాగం కూడా చిత్రీకరణ జరుగుతోంది. మొదటి భాగాన్ని 2026 లో రెండవ భాగాన్ని 2027లో రిలీజ్ చేసే ప్రణాళికతో వెళ్తున్నారు. ఈ క్రమంలో రెండవ భాగం షూటింగ్ కి గ్యాప్ తీసుకోకుండా పని చేస్తున్నారు. వాళ్లతో పాటు సాయి పల్లవి కూడా అంతే కమిట్ మెంట్ తో పనిచేస్తోంది. దీంతో పాటు 'ఏక్ దిన్' అనే మరో హిందీ సినిమా కూడా చేస్తోంది. కానీ తెలుగు సినిమాకు మాత్రం కమిట్ అవ్వలేదు. 'తండేల్' తర్వాత అమ్మడు పూర్తిగా ముంబైకే పరిమితమైంది. హైదరాబాద్ రావడమే మానేసింది. ముంబై టూ చెన్నై తిరు గుతుంది తప్ప మధ్యలో హైదరాబాద్ ను మాత్రం టచ్ చేయలేదు. దీంతో నెటి జనులు సోషల్ మీడియాలో కామెంట్లు షురూ చేసారు. 'రామాయణం' పూర్తిచేసే వరకూ తెలుగు సినిమా చేయకూడదని ఒట్టు పెట్టుకుందా? అంటూ ఓ నెటి జనుడు పోస్ట్ చేసాడు. అయినా సాయి పల్లవి ని సినిమాకు ఒప్పించడం అన్నంది అంత సులభం కాదు. ఆమెని తమ కథలతో ఒప్పించాలంటే తల ప్రాణం తోక వరకు వస్తుందని చందు మొండేటి తండేల్ అనుభవాల్లో భాగంగా పంచుకున్న సంగతి తెలిసిందే. కొత్త సినిమా కమిట్ మెంట్ ఆలస్యానికి అసలైన కారణం ఇదే కావొచ్చు.